దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 115 | ది.10-7-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## జగన్ అసమర్థ అహంకార పాలనతో విద్యుత్ రంగం విధ్వంసం

### వెలగపూడి సచివాలయంలో విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం

● తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్ల నష్టం ● ఐదేళ్లలో ప్రజలపై ఛార్జీల రూపంలో రూ.32,166 కోట్లు భారం మోపారు ● వైసీపీ పాలనలో అదనంగా ఉత్పత్తి లేదు..ఉన్న ప్రాజెక్టులు పూర్తి కాలేదు ● తవ్వేకొద్దీ గత ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్నాయి ● రాష్ట్ర విభజన అనంతరం ఉన్న 22.5 మిలియన్ యూనిట్ల లోటును అధిగమించి...ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందించాం ● ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పవర్ సెక్టార్ లో సంస్కరణలు తెచ్చాను..తర్వాత అవి దేశానికే ఆదర్శమయ్యాయి. ● పవర్ సెక్టార్ లో తెచ్చిన సంస్కరణల వల్ల మా పవర్ పోయింది...కానీ మంచి మార్పునకు నాంది పలికాననే సంతృప్తి మిగిలింది ● గత ప్రభుత్వం వివిధ సంస్థలతో చేసిన ఒప్పందాలపై సమీక్ష చేస్తాం ● రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండవు...ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,జూలై 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అసమర్థతతో ప్రజలకు, విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ట్రూ అప్, ట్రూ అప్ ఫ్యూయల్ అంటూ కొత్త కొత్త పేర్లతో వడ్డించిన ఛార్జీలతో రూ.32,166 కోట్ల భారాన్ని మోపి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు చేసిన తప్పిదాలు తవ్వేకొద్దీ భయంకరంగా బయటపడుతున్నాయన్నారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. "గత 5 ఏళ్లు ఏం జరిగింది..రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మళ్లీ సమిష్టిగా ఏం చేయాలన్నదానిపై ఆలోచిస్తున్నాం. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ప్రజలు గెలిచారు. ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత మాపై ఉంది. సముద్రంలోకి దిగితే కానీ లోతు ఎంతుందో తెలుస్తుందన్నట్లుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్నాయి. మాపై నమ్మకంతో గెలిపించిన ప్రజల్లో విశ్వాసం నింపుతాం. వ్యవస్థను గాడిలో పెట్టి, ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా పరిపుష్టి చేయాలో చర్యలు ప్రారంభించాం. అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నాం. సమర్థవంతమైన పాలనతో మెరుగైన ఫలితాలు పేదలకు అందుతాయి. బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే కష్టాలు అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భవిష్యత్తుతో ఏ విధంగా ఆడుకున్నారో, పిల్లల భవిష్యత్తును ఎలా దెబ్బతీశారో చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. సామాన్యుల ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు వివరించారు.

**మిగులు విద్యుత్ సాధించాం..** "1998లో రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. దేశంలోనే మొదటి ఈఆర్సీని తీసుకొచ్చాం. వీటి ఫలితంగా జనరేషన్, ట్రాన్స్ మిషన్, పంపిణీ సంస్థలు వచ్చాయి. జాతీయ స్థాయిలో సగటున 7.1 శాతం మిగులు విద్యుత్ సాధించాం. 2003-04 మధ్య మిగులు విద్యుత్ సాధించాం. 2004లో నా పవర్ పోయినా..నేను తెచ్చిన సంస్కరణల వల్ల దేశం బాగుపడింది. 2004లో నన్ను అప్రతిష్టపాలు చేయడం వల్లే అధికారం కోల్పోయాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు ఒకప్పుడు 35 శాతం చూపించేవారు..తర్వాత నేను వచ్చాక ఆడిటింగ్ పెట్టడంతో 28 శాతానికి తగ్గించడంతో పాటు చివరకు 7 శాతానికి తీసుకొచ్చాం. 2014లో అధికారం చేపట్టాక 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉన్నా పవర్ మేనేజ్మెంట్ చేశాం. 2018 జనవరి నాటికి మిగులు విద్యుత్ సాధించాం. డిమాండ్ ను 6,784 మెగావాట్ల నుండి 9,453 మెగావాట్లకు పెంచాం. వినియోగాన్ని 40,174 మిలియన్ యూనిట్ల నుండి 54,555 మిలియన్ యూనిట్లకు పెంచాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ కోతలు విధించలేదు. టారిఫ్ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించాం. తలసరి వినియోగాన్ని 1,003 యూనిట్ల నుండి 1,234 కు పెంచాం. 17 శాతం తలసరి వినియోగాన్ని పెంచాం. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలైన ఐపీడీఎస్, డీడీయూజీజేవై, యుడిఏవైతో పాటు అందరికీ విద్యుత్ అనే కార్యక్రమాలు చేపట్టి కేంద్రం నుండి రూ.5 వేల కోట్లను గ్రాంట్ కింద రాష్ట్రానికి తీసుకొచ్చాం. 2004కు ముందు ప్రపంచ బ్యాంక్ నుండి కూడా గ్రాంట్ తెచ్చాం. 2004 ముందు మేము తెచ్చిన సంస్కరణలే రాజశేఖర్ రెడ్డికి ఉపయోగపడ్డాయి." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మా హయాంలో 145 అవార్డులు సాధించాం..** "థర్మల్ యూనిట్స్ ను రెండింటిని కొత్తవాటిని తీసుకొచ్చాం. ఏపీ జెన్ కో సామర్థ్యాన్ని 4,114 నుండి 7,213 మెగా వాట్లకు పెంచాం. ట్రాన్స్ మిషన్ సామర్థ్యాన్ని 29,863 నుండి 46,987 మెగా ఓల్ట్ ఆంప్స్ కు పెంచాం. ఇన్ స్టాల్ రీ-ఎనర్జబుల్ కెపాసిటీ, సోలార్, విండ్ పవర్, జనరేషన్ కెపాసిటీని ఐదేళ్లలో పెంచాం. ట్రాన్స్ కో 12, జెన్ కో 27, ఈస్ట్రన్ పవర్ 48, ఎన్ఆర్ఈడీసీఏపీ 43, ఏపీఎస్పీడీసీఎల్ 9, ఇలా విద్యుత్ రంగంలో మొత్తం 145 అవార్డులు సాధించాం. విద్యుత్ వినియోగాన్ని ఉత్తమంగా అమలు చేసినందుకు ఈ అవార్డులు సాధించాం. 2019-24 మధ్య గత ప్రభుత్వం వినియోగదారులపై రూ.32,166 కోట్ల భారం మోపింది. వీటీపీఎస్, కెటీపీఎస్ ఆలస్యం వల్ల రూ.12,816 కోట్లు అదనంగా భారం పడింది. పోలవరం హైడ్రాలిక్ కాంట్రాక్ట్ మార్చడం వల్ల 2023కి పూర్తికావాల్సి ఉన్నా పూర్తి కాకపోవడంతో రూ.4,737 కోట్లకు భారం పెరిగింది. సెకీ సోలార్ వల్ల, అప్పులు వడ్డీలు, పవర్ స్టేషన్ కెపాసిటీ తగ్గించడం, నిలిపివేత కారణంగా మొత్తంగా రూ.47,741 కోట్లు ప్రజలపై భారం పడింది. ఒక అసమర్థ ప్రభుత్వం ఉంటే ఏ విధంగా శాపంగా మారిందో ఇదొక కేస్ స్టడీ. ఈ అప్పులన్నీ ప్రజల నుండే చెల్లించాలి. పెట్టుబడి దారులకు నమ్మకం పోవడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ దెబ్బతింది. సోలార్ వాడుకుంటే కరెంట్ మనకు వచ్చేది..కానీ వాడకుండా రిజెక్ట్ చేశారు. వినియోగించని కరెంట్ కు కూడా కోర్టు ఆదేశాలతో రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 21 విండ్, ఇతర ఒప్పందాలను రద్దు చేయడం వల్ల కూడా భారం పడింది. రాజధానిలో కాంట్రాక్ట్ వర్క్ రూ.1315 కోట్లుకు గాను రూ. 406 కోట్లు ఖర్చు అయింది. ఆ పనులు రద్దు చేయడం వల్ల రూ.281 కోట్లు అదనంగా భారం పడుతోంది.

## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

● డిప్యూటీ సీఎం, మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో మంత్రులు పర్యటనలు ● ఉమ్మడి పది జిల్లాల్లో వర్క్ షాప్ లు

**హైదరాబాద్,జూలై 9 (వార్తాప్రభ) :** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు విధి, విధానాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చైర్మన్ గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు. సభ్యులుగా కమిటీని ఖరారు చేసింది. ఈ కమిటీ ఈనెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో వరుసగా పర్యటించనుంది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, ఈ పథకానికి సంబంధించి అన్ని జిల్లాల్లో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు వినాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల నుంచే రైతు భరోసా కు నిధులు చెల్లిస్తాం. అందుకే ప్రజా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది. పాత పది జిల్లాల్లో వర్క్ షాప్ ల ద్వారా ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలను మధించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనుంది.

## మహిళా తహసీల్దార్ ను నిర్బంధించిన వీఆర్వో నాగమల్లేశ్వరి

● కార్యాలయ గోడలపై పెట్రోల్ చల్లి విఆర్ఓ కుమారుడు హల్చల్



**ఘంటసాల: అవనిగడ్డ,జూలై 9 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఘంటసాల మండల తహశీల్దార్ ను కార్యాలయంలో విఆర్ఓ నిర్బంధించిన ఘటన సంచలనం రేకెత్తించింది.మహిళా తహశీల్దార్ ను కార్యాలయంలో నిర్బంధించిన సమయంలోనే విఆర్ఓ కుమారుడు తనతో తెచ్చుకున్న పెట్రోల్ కార్యలయ గోడలపై చల్లారడంతో ఒకింత గందరగోళం నెలకొంది.ఉన్నతాధికారులు వచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విఆర్ఓ తన కుమారునితో కలిసి అక్కడే బైఠాయించడంతో హైడ్రామా చోటుచేసుకుంది.పోలీసుల రంగప్రవేశంతో అత్యంత నాటకీయ పరిణామాల మధ్య సమస్యకు తాత్కాలికంగా తెరపడింది. సంచలనం కలిగించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘంటసాల మండలం ఘంటసాలపాలెం సచివాలయ వీఆర్వోగా బి. నాగమల్లేశ్వరి విధులు నిర్వహిస్తుంది. సచివాలయం పరిధిలోని ఘంటసాలపాలెం, కొత్తపల్లి, తాడేపల్లి గ్రామాలకూ ఆమె వీఆర్వోగా సేవలందిస్తోంది. ఆ మూడు గ్రామాలకు సంబందించిన పాస్ బుక్ -ఫైల్స్, ప్యామిలీ సర్టిఫికెట్లు, ఇతర రెవెన్యూ పనులను కొడాలి. ఘంటసాల. లంకపల్లి వీఆర్వోలు. ఇతర అధికారులతో కలిసి తనకు తెలియకుండా. తన సంతకాలు లేకుండా ఫైల్స్ ఆన్లైన్ చేస్తున్నారని ఆగ్రహించిన ఆమె మంగళవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఆమె తహశీల్దార్ సమక్షంలోనే కొడాలి వీఆర్వోను చూసి చెప్పు తీసి కొట్టడానికి ప్రయత్నించగా తహసీల్దార్ కేకలు వేయడంతో ఆగిపోయింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ను కొద్దిసేపు నిర్భందించి తనకు న్యాయం చేసేంత వరకు తలుపులు తీయనని భీష్మించి కూర్చుంది. బయట నుంచి సిబ్బంది కేకలు వేయడంతో తలుపులు తీయగా, ఆమె కుమారుడు కార్యాలయం బయట గోడల పై పెట్రోల్ పోశాడు. జిల్లా కలెక్టర్, జేసీ, ఆర్డీవోలు వచ్చి తనకు న్యాయం చేయాలని లేదా తన కుమారుడితో కలసి చనిపోతామంటూ వీఆర్వో కుమారుడితో కలసి తహసీల్దార్ చాంబర్ ముందు ధర్నాకు దిగింది. తన ప్రమేయం లేకుండా జరుగుతున్న తన పరిధిలోని రెవెన్యూ పనుల పై ఆర్డీవో విచారణ చేసి, తనకు సంబందం లేకుండా జరుగుతున్న అన్యాయాల పై తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తిరిగి తహశీల్దార్ ను కార్యాలయంలో నిర్బంధించింది.తనపై ,తన కుమారుని పై అభియోగాలు మోపి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు చల్లపల్లి సీఐ సీహెచ్.నాగ ప్రసాద్, చల్లపల్లి ఎస్ఐ చినబాబులు సంఘటనా స్థలానికి చేరుకుని వీఆర్వో నాగమల్లేశ్వరినితో మాట్లాడి మీ ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూద్దామని జిల్లా కలెక్టర్ మాట్లాడిస్తామని సంబందిత అధికారులతో చెప్పి సమస్యకు తాత్కాలికంగా పరిష్కారం చూపారు.

## వ్యవసాయానికి ఊతమివ్వండి

● కౌలు రైతులకు రుణాలు సులభతరం చేయండి ● సంపద సృష్టించే రంగాలకు బ్యాంకులు ప్రోత్సాహం ఇవ్వాలి ● 100 శాతం డిజిటల్ లావాదేవీలు సాధించాలి. నోట్ల వాడకం పూర్తిగా తగ్గిస్తే అవినీతి పోతుంది. ● 5 రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, బ్యాంకర్లు, నిపుణులతో సబ్ కమిటీ ● స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ లో సిఎం నారా చంద్రబాబు నాయుడు ● సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో 227వ ఎస్ ఎల్ బీ సీ సమావేశం ● 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళిక విడుదల ● రూ.3,75,000 కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ.1,65,000 కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళిక





(ఇస్కా రాజేష్ బాబు)

**వెలగపూడి,జూలై 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వ్యవసాయానికి ఊతమిచ్చేలా బ్యాంకులు పనిచేయాలని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కౌలు రైతులకు రుణాలు సులభంగా అందే పరిస్థితి రావాలన్నారు. దీని కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సిఎం స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ లో అన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం జరిగింది. 227వ ఎస్ ఎల్ బీ సీ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళికను విడుదల చేశారు. రూ.3,75,000 కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ.1,65,000 కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళిక విడుదల చేశారు. వ్యవసాయ రంగానికి రూ.2,64,000 కోట్లు రుణాలు లక్ష్యంగా పెట్టుకున్నారు. గతం కంటే 14 శాతం అధికంగా రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. డైరీ, ఫౌల్ట్రీ, ఫిషరీస్, వ్యవసాయ యాంత్రీకరణకు, వ్యవసాయం రంగంలో మౌళిక సదుపాయాలకు రూ.32,600 కోట్లతో రుణ ప్రణాళిక రూపొందించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతా రంగానికి రూ.3,23,000 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,75,000 కోట్లు రుణ ప్రణాళికా లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గతంతో పోల్చితే 16 శాతం అధికంగా రుణాల లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ రంగానికి గత సంవత్సరం రూ.2,31,000 కోట్లు రుణ లక్ష్యంగా పెట్టుకోగా అందులో 90 శాతం అనగా రూ.2,08,136 కోట్ల రుణాలు మంజూరు జరిగిందని సమావేశంలో తెలిపారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడేఎం ఎస్ ఎం ఈ రంగానికి 2023-24 ఏడాదిలో రూ.69,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఈ ఏడాది ఏకంగా రూ.87,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అలాగే గృహ నిర్మాణానికి రూ.11,500 కోట్లు రుణాలు, సాంప్రదాయేతర ఇంధన సెక్టార్ కు రూ. 8,000 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు.

**5 ప్రధాన అంశాలపై ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ..** గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని...మళ్లీ గాడిన పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని..వాటిని నెరవేర్చేందుకు తీసుకుంటున్న చర్యలకు బ్యాంకులు చేయూతనివ్వాలని చంద్రబాబు అన్నారు. వ్యవసాయ రంగంలో సాగు ఖర్చులను తగ్గించాల్సిన అవసరం ఉందని, దీనిపై ప్రభుత్వం, బ్యాంకులు కలిసి పని చేయాలని సిఎం అన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు రుణాల విషయంలో ఉన్న ఆంక్షలను తొలగించి వారు సులభంగా రుణాలు పొందే పరిస్థితి కల్పించాలని చంద్రబాబు అన్నారు. పలు కీలక అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం, బ్యాంకులు కలిసి పని చేయాలన్నారు. దీని కోసం మంత్రులు, బ్యాంకర్లు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 5 అంశాలపై ప్రణాళికలు సిద్దం చేసి, అమలు చేసేందుకు ఈ కమిటీ పనిచేస్తుందని సిఎం పేర్కొన్నారు. సంపద సృష్టించే రంగాలకు బ్యాంకులు ప్రోత్సాహం ఇచ్చే అంశంపై బ్యాంకులు ఫోకస్ పెట్టాలని అన్నారు. డిజిటల్ లావాదేవీల్లో ఏపి ప్రభుత్వం మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఉందని, రానున్న రోజుల్లో నెంబర్ 1గా నిలిచే ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు.

## హాస్టల్ లో చదివే ప్రతి విద్యార్థి మన బిడ్డే వారిని కంటికి రెప్పాలా చూసుకోవాలి

● చంద్రబాబు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అందరం కలిసి పనిచేద్దాం ● బిసి సంక్షేమ శాఖ, సాధికారత అధికారులతో సమీక్ష ● సమావేశంలో జిల్లాల బిసి సంక్షేమ శాఖ అధికారులకు బీసీ సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత సూచన

**విజయవాడ,జూలై 9 (వార్తాప్రభ) :** మన మీద నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో వదులుతున్నారని వారిని తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని బిసి సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులకు బీసీ సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత సూచించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ, సాధికారత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ శాఖ హాస్టల్స్ పై విద్యార్థుల తల్లిదండ్రులు చాలా నమ్మకం పెట్టుకున్నారు. అధికారులు బాగా పనిచేస్తున్నారు. అందుకే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ కు బాగా డిమాండ్ పెరిగింది. అయితే కొన్ని చోట్ల హాస్టళ్ల నిర్వహణపై వస్తున్న పిర్యాదులను సరి చేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా రెగ్యూలర్ గా మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం కోసం ట్యూటర్లను నియమించకోవడంతో పాటు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని సూచించారు. హాస్టల్ సంక్షేమ అధికారి కచ్చితంగా హెడ్ క్వార్టర్ లోనే నివాసం ఉంటూ హాస్టల్ ను పర్యవేక్షించాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. జిల్లా



డిప్యూటి డైరెక్టర్ ఆకాస్మిక తనఖీలు చేపట్టాలని, ప్రతి నెల తప్పకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత ఏడాది డిసెంబర్ నుంచి కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు పెండింగ్ లో ఉన్న విషయం అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రితో మాట్లాడి గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన ప్రతి బిల్లును వీలైనంత త్వరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధికారులు కలెక్టర్లతో సమన్వయంగా ఉంటూ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా హాస్టల్స్ లో సౌకర్యాలను మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్నబిసి వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అనంత్ రామ్, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ కృష్ణమోహన్, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రాజు. 26 జిల్లాల బిసి సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఇచ్చిన మాట తప్పం : మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జూలై 9 (వార్తాప్రభ) :** పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పేది లేదని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమశాఖ మంత్రి , హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్దితో ఉందన్నారు. ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా మీడియా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధి, అంకితభావంతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి , వాటిని పరిష్కరించడంలో మీడియాది ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో హెచ్.యూ.జేటో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాత్రికేయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే న్యాయం జరుగుతుందన్నారు. అక్రెడిటేషన్, హెల్త్ కార్డ్స్ , ఇండ్ల స్థలాల సమస్యలకు త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ , ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ. మాజీద్ , ఐజేయు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ , హెచ్.యూ.జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్ , ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి , తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు , వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నరేందర్ రెడ్డికి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు..** దాదాపు 35యేండ్లుగా అటు మీడియా రంగంలో, ఇటు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషిస్తున్న సీనియర్ పాత్రికేయులు, ముద్ర దినపత్రిక సంపాదకులు, ఐజేయు జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డిని ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసి, సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డును మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేశారు. అలాగే ఇటీవల తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్ రెడ్డి , టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన కె.విరాహత్ అలీలతో పాటు, టీయుడబ్ల్యూజే కార్యదర్శి వి.యాదగిరి , కోశాధికారి వెంకట్ రెడ్డి , కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని కిరణ్ కుమార్ , టియుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్ , అనిల్ , గౌస్ మోహినుద్దీన్ తదితరులను మంత్రి పొన్నం సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు.

## వార్తాప్రభ - పంచాంగం

**10-7-2024 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : చవితి ఉ.7.53 వరకు

నక్షత్రం : మఘన.10.15 వరకు

వర్జ్యం : సా.7.19-19.06 వరకు

దుర్ముహూర్తం : ప.11.42-12.34 వరకు

రాహుకాలం : మ.12.08-1.46 వరకు

మంచి సమయం : ఉ.6.40 నుండి 7.40 వరకు

సూర్యోదయం : 5.37కి

సూర్యాస్తమయం : 6.39కి

వార్తాప్రభ తెలుగు దినపత్రిక
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి విద్యార్థులు ఈరోజు చాలా కష్టపడాల్సి ఉంటుంది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఈరోజు మీకు ఎవరితోనైనా వాగ్వాదం ఉంటే మిమ్మల్ని మీరు నియంత్రించుకోవాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా బిజీగా ఉంటారు. దీంతో మీ ప్రేమ జీవితానికి సమయాన్ని వెచ్చిస్తారు. ఇది మీ జీవిత భాగస్వామిని సంతోషపరుస్తుంది. ఈ సాయంత్రం మీరు కొన్ని శుభవార్తలను వినొచ్చు. అది మీకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు తమ చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అప్పుడే మీరు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఈరోజు మీరు వ్యాపారం, వాణిజ్యంలో కొన్ని కొత్త పద్ధతులను అనుసరించొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు ఈరోజు చాలా కష్టపడాల్సి ఉంటుంది. మీ కష్టానికి తగిన ఫలితాలొస్తాయి. ఉద్యోగులకు కార్యాలయంలో వాతావరణం సానుకూలంగా ఉంటుంది. కెరీర్ పరంగా పురోగతి సాధిస్తారు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు ఏదైనా కొత్త ఆలోచన వస్తే వెంటనే దాన్ని కొనసాగించాలి. భవిష్యత్తులో మీకు చాలా ప్రయోజనాలు కలుగుతాయి. మీ బంధువులతో మీకు ఏవైనా విభేదాలు ఉంటే, వాటిని పరిష్కరించుకోవడానికి ఈరోజు ఉత్తమ సమయం.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా కష్టంగా ఉంటుంది. అయితే మీరు చేసే పనుల్లో మంచి ఫలితాలను పొందుతారు. దీంతో మీ మనసుకు ఆనందం కలుగుతుంది. మీ కొనసాగుతున్న పాత సమస్యలు కూడా ఈరోజుతో ముగుస్తాయి. ఈ రాశి వారికి ఈరోజు చాలా కష్టంగా ఉంటుంది. అయితే మీరు చేసే పనుల్లో మంచి ఫలితాలను పొందుతారు. దీంతో మీ మనసుకు ఆనందం కలుగుతుంది. మీ కొనసాగుతున్న పాత సమస్యలు కూడా ఈరోజుతో ముగుస్తాయి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు వ్యాపారంలో మంచి లాభాలను పొందే అవకాశం ఉంది. శత్రువులు కూడా ఈరోజు బలంగా ఉంటారు. మీరు వారిపై దృష్టి పెట్టకూడదు. రాజకీయ రంగంలో పురోగతిపై బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని వ్యాపార సంబంధిత ప్రయాణాలను చేపట్టొచ్చు. ఇది మీకు అపారమైన ప్రయోజనాలను కలిగిస్తుంది. ఉద్యోగం లేదా వ్యాపారంలో తోటి ఉద్యోగులతో వాగ్వాదానికి దిగకండి. లేకుంటే మీరు ఇబ్బందుల్లో పడొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అయితే ఏ పనిని ముందుగా చేయాలి, ఏది తర్వాత చేయాలి అని ఆలోచించాల్సి ఉంటుంది. తద్వారా అన్ని పనులు సకాలంలో పూర్తవుతాయి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఈరోజు మీరు ప్రత్యేక స్నేహితుని కోసం బహుమతిని కొనుగోలు చేయొచ్చు. మీ జేబును కూడా జాగ్రత్తగా చూసుకోవాలి. లేకపోతే మీ ఆర్థిక పరిస్థితి అస్థిరంగా మారొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు బయట అనవసరమైన ఖర్చులకు దూరంగా ఉండాలి. మీ కుటుంబ జీవితంతో సంతోషంగా గడుపుతారు. కొన్ని పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉంటే ఈరోజే పూర్తవుతాయి. కాబట్టి అప్రమత్తంగా ఉండాలి.

## సమగ్ర అధ్యాయం చేసి ముంపు బెడద పరిష్కరిస్తా : కలెక్టరు మహేష్



**అల్లవరం,జూలై 9 (వార్తాప్రభ) :** నక్కా రామేశ్వరం బీచ్ సముద్ర ముఖ ద్వారం వద్ద ఇసుక మేట వేయడంతో ముంపు నీరు సముద్రంలోనికి వెళ్లక ప్రతి ఏడాది ఖరీఫ్ లో వరి పంటకు కోత దశలో నష్టం వాటిల్లుతోందని ఈసమస్యను శాశ్వత ప్రాతి పదికన పరిష్కరించే దిశగా యోచన చేస్తామని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళ వా రం ఆయన కొమరగిరిపట్నం నుంచి బీచ్ మార్గం ద్వారా ట్రాక్టరుపై పయనించి అధికారులతో నక్కా రామేశ్వరం మొగ్గ ప్రాంతం చేరుకొని బీచ్ పరిసరాలను ముంపు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతాంగం జిల్లా కలెక్టరు వారికి ఈ ప్రాంత ముంపు బెడదను నివారించి తమ పంటలను ముంపు నుండి కాపాడుకునేందుకు వీలుగా పరిష్కార మార్గం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులపై డ్రైనేజీ, జల వనరుల శాఖ ఇంజనీర్ల ద్వారా సమగ్రంగా అధ్యయనం చేసి ఈ ప్రాంత ముంపు బెడదకు శాశ్వత పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సునీల్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు, డ్రైనేజీ డిఈ ఎంవి.కిషోర్ స్థానిక ప్రజా ప్రతి నిధులు సత్తిరాజు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఎల్సీ కాలువలో వ్యర్థ పదార్థాలను తొలగించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి - సిపిఐ



**ఎమ్మిగనూరు,జూలై 9 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు పట్టణానికి తాగునీరు ప్రవహించే ఎల్ఎల్సీ కాలువలో పడి ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఎల్ ఎల్ సి కాలువను సిపిఐ శ్రేణులు మంగళవారం పరిశీలించడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి జి.రంగన్న,పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరి కొన్ని రోజులలో తుంగభద్ర ప్రాజెక్టు (హొస్పేట్ డ్యాం) నుండి నీరు విడుదల చేయడం జరుగుతుందని,నీరు విడుదల అవుతున్న సందర్భంగా వ్యర్థ పదార్థాలతో నిండి ఉన్న ఎల్ఎల్సీ కాలువను శుభ్రం చేయడంలో ఎల్ఎల్సి బోర్డు అధికారులు మరియు పట్టణ ప్రజల తాగునీరును ఉపయోగిస్తున్న సందర్భంగా మున్సిపల్ అధికారులు కూడా వ్యర్థ పదార్థాలను తొలగించలేకపోవడం బాధాకరం.తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరు ఎల్ఎల్సీ కాలువలో కలుషితమై పట్టణ ప్రజలకు తాగడానికి ఆ నీరును సరాపర చేయడం వల్ల ప్రజలు రోగాల బారినపడి ఆసుపత్రి పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ఇప్పటికే పట్టణ ప్రజలు అనారోగ్యాలు తో ఇబ్బంది పడుతున్నారని,వ్యర్థ పదార్థాలతో కలిసిన నీరును సరాపర చేయడంతో ప్రజలు ఆ నీరును త్రాగి కలరా,టైఫాయిడ్,డెంగ్యూ, విరోచనాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని,కాబట్టి తక్షణమే ప్రజా ఆరోగ్యల పట్ల శ్రద్ధ వహించి మున్సిపల్ అధికారులు లేక ఎల్ఎల్సి బోర్డు అధికారులు తక్షణమే స్పందించి ఎల్ఎల్సీ కాలువలో పడి ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు బజారి,కెసి.జబ్బార్, తిమ్మ గురుడు,వీరేష్,విజయేంద్ర, మల్లికార్జున గౌడ్, కాజా,రవి నరసింహులు,అజార్, రమేష్,నాగన్న, నరసింహులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహాబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥ జి.రాంబాబు సెల్ 991228666 9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు Maha Shivratri
ఇల్లు,స్థలాలు,పోలాలు
అమ్మదలచిన,కొనదలసినచమరియు
మీ జీవిత భద్రత కొసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

## అనుమతులు లేని గొయ్యి పూడ్చాలి

● వార్డు మెంబర్ పిల్లి రాజేష్



**విస్సన్నపేట,జూలై 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పోలీస్ నివాస భవనాలు వెనుక అనుమతులు లేకుండా తవ్విన గోతులను పూడ్చాలని వార్డు మెంబర్ పిల్లి రాజేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

## పాలిసెట్ - 2024 చివరి దశ నోటిఫికేషన్ విడుదల

● సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య

**అమరావతి, జూలై 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ ప్రవేశాలకోసం తుది దశ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ బి నవ్య తెలిపారు. ఏపీ పాలిసెట్ - 2024లో అర్హత పొంది డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకోవలసి ఉంది. ఆన్‌లైన్ పద్ధతిలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికేట్ ధృవీకరణ, ఎంపికల నమోదు ప్రక్రియల కోసం జూలై 11 నుండి 14 వరకు సమయం కేటాయించామన్నారు. జూలై 16న సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. సంపూర్ణ వివరాలు, షెడ్యూల్ కోసం https://appolycet.nic.in వెబ్‌సైట్‌లోని వివరణాత్మక నోటిఫికేషన్ పరిశీలించాలని డాక్టర్ నవ్య స్పష్టం చేశారు. సెల్ఫ్ జాయినింగ్ , రిపోర్టింగ్ కోసం జూలై 18 నుండి 20 వరకు అవకాశం ఉంటుందని, ఇప్పటికే క్లాసులు ప్రారంభం అయ్యాయని వివరించారు.

## ఉచిత ఇసుక విధానం అభినందనీయం: ఎమ్మెల్యే సత్యప్రభ




**ఏలేశ్వరం, జూలై 9 (వార్తాప్రభ) :** ఉచిత ఇసుక విధానంను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేస్తూ మంగళవారం ఏలేశ్వరంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో ఇసుక ట్రాక్టర్లు తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నియోజకవర్గ జనసేన బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు, బీజేపీ నియోజకవర్గ బాధ్యులు గంటా బాలు దొరలతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ జెండా ఊపి ప్రారంభించారు. ఏలేశ్వరం నుండి లింగంపర్తి మీదుగా కొనసాగిన ర్యాలీ ఏలేశ్వరం మండలంలో కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభ మీడియాతో మాట్లాడుతూ జి. ఓ నెంబర్ 43 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం తీసుకు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీని నెల రోజులలోపే అమలు చేయడం అంటే పేదల పట్ల ఎన్ డి ఏ ప్రభుత్వం నకు ఉన్న ఆలోచన లకి నిదర్శనం అన్నారు..గత అయిదేళ్ల కాలంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇదే ఇసుకను అమ్ముకొని రూ.50 వేల కోట్లు దోచుకొంది అన్నారు. వైఎస్సార్సీపీ దోపిడీ కారణంగా నిర్మాణ రంగం గత అయిదేళ్ల కాలంలో కుదేలు అయ్యింది అన్నారు. వారి దోపిడీ చూసి, పేదలు ఇసుక కొరతతో పడిన ఇబ్బందులు చూసి ఉచితంగా ఇసుక ఇవ్వాలి అని చంద్రబాబు నిర్ణయం తీసుకొన్నారని అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ అధ్యక్షులు వరుపుల తమ్మయ్య బాబు, బీజేపీ నియోజకవర్గ గంటా బాలు దొర అధిక సంఖ్యలోఎన్ డి ఏశ్రేణులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ భవనాన్ని వేగంగా పూర్తి చేయండి

● సిటీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ● అధికారులతో కలిసి నిర్మాణ పనులు పరిశీలన





**కాకినాడ,జూలై 9 (వార్తాప్రభ) :** విశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న కాకినాడ నగరపాలక సంస్థ నూతన భవనాన్ని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబా బు) కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి సినిమా రోడ్ లో నిర్మిస్తున్న నూతన భవన ప్రాంగణాన్ని పరిశీలిం చారు. పనుల ప్రగతిని కమిషనర్ వెంకటరావు ఎమ్మెల్యే వనమాడికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.38 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు, రూ.20 కోట్ల నగరపాలక సంస్థ నిధులతో ప్రతిపాదించిన కార్పొరేషన్ భవనం నాలుగేళ్లు గడిచినా పూర్తి కాకపోవడం విచారకరమన్నారు. పన్నుల రూపంలో ఏటా రూ 77 కోట్లు వసూలవు తున్నప్పటికీ కార్పొరేషన్ కు సొంత భవనాన్ని రూపొందించుకోలేకపోయామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యం వల్లే పనులు కుంటుపడ్డాయని వనమాడి విమర్శించారు. అవసరమైతే నగరపాలక సంస్థ నిధులు ద్వారా పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు మాట్లాడుతూ స్మార్టు సిటీ ప్రాజెక్టును మార్చి 2025 వరకు పొడిగించారని,ఆ సమయంలోపు చాలావరకు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే కొండబాబు సూచనలను కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,కలెక్టరు షాన్ మోహన్ సగిలి దృష్టికి తీసుకువెళ్లి పనులు వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి,కార్యదర్శి ఎం.ఏసుబాబు,స్మార్టు సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డా. పృథ్వీ చరణ్, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తెలుగుదేశం నాయకులు తుమ్మల రమేష్ దితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో వైకాపా నేతలు

**గన్నవరం,జూలై 9 (వార్తాప్రభ) :** వైకాపా అధికారంలో ఉండగా గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడిన కేసులో పోలీసులు చర్యలు ప్రారంభించారు. నియోజవర్గ వ్యాప్తంగా దాడి ఘటనలో ప్రమేయం ఉన్న వైకాపా నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లిబాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ప్రభు కాంత్, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ డ్రైవర్ దుర్గారావు, వైకాపా నేతలు వెంకన్న రెబ్బానీతోపాటు మరో 8 మంది అరెస్టు. సీసీ ఫుటేజ్ వీడియోలు ఆధారంగా మిగతా వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టినట్లు సమాచారం.

# దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎ. శ్రీధర్



**హైదరాబాద్ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా ఎ. శ్రీధర్ మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయం లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరు ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐ. ఆర్. టి. ఎస్) 2011 బ్యాచ్‌కి చెందినవారు. ఈ నియామకానికి ముందు దక్షిణ మధ్య రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (జనరల్)గా పనిచేసారు. ప్రస్తుతం ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా పనిచేస్తున్న సి. హెచ్. రాకేష్ దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (ట్రాఫిక్ , ఆర్‌పిఎఫ్)గా బదిలీ అయినారు. ఎ. శ్రీధర్ ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం. ఏ పట్టా పొందారు.వీరు మొదట దక్షిణ మధ్య రైల్వే యొక్క సికింద్రాబాద్ డివిజన్, భద్రాచలం రోడ్ లో ఏరియా ఆఫీసర్ గా భారతీయ రైల్వేలో తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తదుపరి రామగుండం ఏరియా ఆఫీసర్ గా, హైదరాబాద్ , సికింద్రాబాద్ డివిజన్ లలో డివిజనల్ కమర్షియల్ మేనేజర్ గా, సికింద్రాబాద్ డివిజన్ లో డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గా, హైదరాబాద్ డివిజన్ లో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ గా, నాందేడ్ డివిజన్ లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గా, డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్, ప్లానింగ్ , ఎఫ్. ఓ. ఐ. ఎస్ గా దక్షిణ మధ్య రైల్వే లో వివిధ బాధ్యతలు నిర్వహించారు.వీరు అధికారుల విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు గాను 2022లో ప్రతిష్టాత్మక జనరల్ మేనేజర్ అవార్డు అందుకున్నారు. పరిపూర్ణత మరియు నిబద్ధతతో పనిచేసే వ్యక్తిత్వం గల అధికారి, సానుకూల దృక్పథాన్ని కలిగి వినూత్న పని పద్ధతుల వైపు మొగ్గు చూపే అధికారిగా పేరు గాంచారు.

# సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**హైదరాబాద్ / ఎల్బీనగర్,జులై 9 (వార్తప్రభ)**:మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికా రులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి వర్యులు ఏ.రేవంత్ రెడ్డి ,మంత్రులు,ఎమ్మెల్యేలతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# మొయినాబాద్ ఫాంహౌస్ లో ముజ్రా పార్టీ

**హైదరాబాద్, జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని ఓ ఫాంహౌస్ లో సోమవారం అర్ధరాత్రి ముజ్రా పార్టీ జరిగింది. ఢిల్లీ నుంచి యువతులను తీసుకొచ్చి మరీ పార్టీ ఏర్పాటు చేశారు. పార్టీ జరుగుతోందన్న సమాచారం అందడంతో రాజేంద్ర నగర్ ఎవోటీ పోలీసులు ఫాంహౌస్ పై దాడి చేశారు. పోలీసులు వెళ్లే సమయానికి నలుగురు యువతులు అర్ధనగ్నంగా, అసభ్యకర రీతిలో డ్యాన్సులు చేస్తున్నారని సమాచారం. దీంతో ఆ పార్టీలో పాల్గొన్న ఆరుగురు యువకులు, నలుగురు యువతులను అరెస్టు చేసి మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు. ప్రాథమిక విచారణలో ఆ ముజ్రా పార్టీ కోసం నలుగురు యువతులను ఢిల్లీ నుంచి తీసుకొచ్చినట్లు తెలిసిందని పోలీసులు చెప్పారు. ఫామ్‌హౌస్‌లో వారంతా అసభ్యకరరీతిలో నృత్యాలు చేశారని వివరించారు.

**నోటీసు**

**మహారాజశ్రీ మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**

**H.M.O.P. No. 37/2023**

Between :-
Polavarapu Vijaya Lakshmi ... Petitioner
And
Polavarapu Anjaneyulu @ Veeranjaneyulu ... Respondent
To
Polavarapu Anjaneyulu,
S/o. Bullebbai, Aged : 40 Years,
Railway Contract Supervisor,
R/o. Kalavapudi Village,
Near Ramulavari Temple
Addanki Mandal,
Prakasam District.
Phone No. 9395362234.
**Present Address** :-
Polavarapu Anjaneyulu @ Veeranjaneyulu, S/o. Bullebbai,
R/o. Door No. 19-13-2/7A,
Old Raja Rajeswaripet,
Habiba School, II Line,
Vijayawada, Krishna District.

పై నంబరు హెచ్.యమ్.ఓ.పి.లో రెస్పాండెంట్ అయిన, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది. 21-08-2024వ తేదీనకు వాయిదా వేసి యున్నారు. కావున సదరు తేదీన ఉదయం గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టు నందు మీరు స్వయంగా గానీ, మీ తరపున న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పై నెంబరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

**వాయిదా తేది : 21-08-2024**
**ఉదయం గం. 10-30 ని.లకు**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
**కె.బి. అంబేద్కర్**
పిటీషనర్ తరపున న్యాయవాది
మంగళగిరి. సెల్ : 7893071419
7893978916.
9-7-2024

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**(మైనరు బాలిక అయిన సోనిక, వయస్సు : 10 సం.లు విషయం గురించి)**

**G.W.O.P. No. 100/2023**

Between :-
రమావత్ చందన @ పొన్నగంటి చందన ... పిటీషనర్
AND
రమావత్ రంజిత్ నాయక్ ... రెస్పాండెంట్
S/o. పుల్ల నాయక్,
డోర్ నెం. 80/11-65C,
క్రిష్ణానగర్, కర్నూలు జిల్లా. - 521151.

పై నెంబరు G.W.O.P. లో రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం ది. 24-07-2024నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.

**వాయిదా తేది : 24-07-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**తాతా రవి**
పిటీషనర్ తరపున న్యాయవాది
మచిలీపట్నం.
9-7-2024

**In the Court of the XIIIth Addl. District Judge At Vijayawada**

**M.V.O.P. No. 239/2022**

Between :-
వజ్రాల లక్ష్మారెడ్డి ... పిటీషనరు
మరియు
షేక్ అబ్దుల్ సాబ్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

**R-2** : సిరాజుద్దీన్ మహమ్మద్
S/o. మహమ్మద్ బుర్హానుద్దీన్, బొలెరో ఓనరు,
R/o. 13-120/A, కమ్మరి గల్లి గ్రామము,
బిచ్కొండ మండలం, కామారెడ్డి జిల్లా,
తెలంగాణా రాష్ట్రం.

పై నెంబరు గల పిటీషను, సదరు పిటీషనరు యొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా, సదరు మరణమునకు నష్టపరిహారం కోరుతూ పై పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషను నందు 2వ రెస్పాండెంటు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 08-08-2024నకు వాయిదా వేసి యున్నారు. కావున ది. 08-08-2024న ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.

(కోర్టు ఉత్తర్వుల ప్రకారం)
**ఇంటేటి మురళి కృష్ణధర్**
M.A., LL.M.
న్యాయవాది
విజయవాడ. Cell : 9246474096
9-7-2024

# భద్రకాళి శ్రీనివాస వైన్స్ షాపులదే హవా

- సిండికేట్ సింబల్స్ తో అమ్మకాలు
- ప్రతి మద్యం బాటిల్ పై అదనంగా 60రుపాయలు వసూలు
- మద్యం అంతా బెల్టు షాపుల్లోకి తరలించేది ఈ రెండు వైన్స్ లే
- మద్యం అక్రమ దందాపై ఎక్సైజ్ శాఖ అధికారులు మౌనం వీడాలంటున్నా స్థానికులు
- శ్రీనివాస,వీరభద్ర వైన్స్ షాపు యజమానులకు ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలు పుష్కలం అంటూ ఆరోపణలు
- జిల్లా ఉన్నత అధికారులు స్పందించాలంటున్న స్థానికులు



**తొర్రూరు జూలై 9 (వార్తా ప్రభ)** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో మద్యం సిండికేట్ జోరుగా సాగుతోంది.వైన్ షాపుల నుంచే వ్యాపారులు సిండికేట్ బ్రాండింగ్ తో బాజాప్త దందా సాగిస్తున్నారు.ఇదంతా తెలిసిన ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తుండటం గమనార్హం..ప్రతి క్వాటర్ సీసాపై బ్రాండ్ ను బట్టి స్వంతంగా ఓ రేటును నిర్ణయించి తమ షాపుల పేర్లలోని అక్షరాలను కలుపుతూ స్టికరింగ్ కొడ్ ను సీసాల పై వేసి బెల్ట్ షాపులకు అమ్ముతున్నారు.బెల్ట్ షాపుల్లో స్టిక్కరింగ్ ఉన్న మద్యం అమ్మేలా మొదట వైన్స్ నిర్వాహకులు ఒప్పందం కుదుర్చుకుంటారు.సిండికెట్ స్టిక్కర్లు ఉన్న మద్యం ను మాత్రమే తమ ఏరియాలో విక్రయించాల్సి ఉంటుంది.అలా కాదని వేరే ప్రాంతం నుంచి బెల్ట్ షాపు నిర్వహకులు మద్యం ను తీసుకవస్తే సిండికేట్ నిర్వాహకులు చర్యలు తీసుకుంటారు.నిబంధనలను ఉల్లంఘిస్తే బెల్ట్ షాపు నిర్వాహకులకు మరే వైన్స్ షాపు యజమానులు మద్యం ఇవ్వరు.మద్యం వ్యాపారుల మద్య తేడాలు రాకుండా స్టిక్కరింగ్ వేసిన మద్యం ను బెల్ట్ షాపులకు అధిక ధరలకు అమ్ముతున్నారు.వైన్స్ షాపు నిర్వాహకులు వైన్స్ షాపు లో బీర్లు లేవంటూ షాపు ముందు నోటిసు బోర్డు లు ఏర్పాటు చేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు.ప్రతి బీరు సీసాపై ఎమ్మార్పీ రేటుకు మించి అదనంగా 20రుపాయలు వసూలు చేస్తున్నారు.వైన్ షాపు లో దొరికే ప్రతి బ్రాండ్ పై 20 నుంచి 40 రుపాయలకు బెల్ట్ షాపులకు అమ్ముతూ



జెబులు నింపుకుంటున్నారు.యువకులు ఎక్కువగా కేఎఫ్ లైట్ బీరుకు అదనంగా 40రుపాయలు జోడించి వైన్ షాపులకు సరఫరా చేస్తే , బెల్ట్ షాపు నిర్వహకులు స్వంత రేటును నిర్ణయించి 200నుంచి 220 రుపాయల వరకు అమ్ముతూ మందు బాబులను దోచుకుంటున్నారు.

**శ్రీనివాస భద్రకాళి వైన్ షాపుల ఆగడాలను అడ్డుకునే నాధుడే కరువు** వైన్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులై బెల్ట్ షాపు లపై దాడులు చేస్తూ మద్యం బాటిల్లను పట్టుకపోతున్నరనీ బెల్ట్ షాపు నిర్వాహకులే చెబుతుండటం గమనార్హం.ఇదిలా ఉంటే మండల పరిధిలో ఉన్న బెల్ట్ షాపు యజమానులు వేరే ప్రాంతం నుంచి మద్యం తీసుకువస్తే అంతే సంగతి! ఆ షాపులపై వైన్ షాపు యజమానుల సమాచారం అందించిన వెంటనే బెల్ట్ షాపులపై దాడి చేసి మద్యం సీసాలను పట్టుకపోవడం పరిపాటీగా మారింది.బెల్ట్ షాపులపై దాడి చేసి పట్టుకున్న మద్యం సీసాలను ఆరు నెలల తర్వాత లెక్క ప్రకారం పై అధీకారుల అదేశాల మేరకు ధ్వంసం చేయాలి.కాని ఎక్సైజ్ శాఖ దాడి లో పట్టుబడిన మద్యం ను లెక్కల ప్రకారం ధ్వంసం చేయకుండా తక్కువ మద్యాన్ని ధ్వంసం చేసి లెక్కల్లో మాత్రం సరిగ్గా చూపుతున్నారు. శ్రీనివాస భద్రకాళి వైన్స్ లు అక్రమంగా పద్యాన్ని, బెల్టు షాపులకు తరలిస్తున్నాయి, ఈ రెండు వైన్ షాపులు ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాధుడే కరువైపోయాడని మందుబాబులు చెప్పుకొస్తున్నారు. ఈ సిండికేట్ దందాలో ఎక్సైజ్ అధికారులకు వాటాలు ఉండడమే కారణం అంటున్న మందుబాబులు. ఈ రెండు వైన్ షాపులను ప్రత్యేకంగా మద్యం అక్రమ రవాణాకు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వైన్ షాపులు అక్రమ సిండికేట్ దందా చేస్తున్నారని తెలిసిన స్థానిక ఎక్సైజ్ అధికారులు మాత్రం, మౌనం వహించడం, విశేషం. కావున జిల్లా ఉన్నత అధికారులు, భద్రకాళి శ్రీనివాస వైన్స్ లపై తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా ఏబీవీపి 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొర్రూర్ జులై 9 (వార్తా ప్రభ)**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్( ఏబీవీపి )76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం తొర్రూరు లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వెంకటేశ్వర కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగధారి సిద్దు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం విద్యార్థుల లో దేశభక్తిని పురిగొల్పి వారిని ఈధేశాభివృద్ధికి పాటుపడేవిధంగా జాతీయ పునర్నిర్మాణం లక్ష్యం గా 1949జులై9న డిల్లీ యూనివర్సిటీ లో స్థాపించిన ఏబీవీపి,నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం గా ఆవిర్భవించింది అని తెలిపారు.గత డబ్బై ఐదు ఏళ్ళుగా విద్యారంగం లో నెలకొన్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేసి విద్యార్థుల పక్షాన కొట్లాడి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన ఏబీవీపి, హాస్టల్ల దుస్థితి పై, స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్స్, ఉపాధ్యాయ, ఉద్యోగ ఖాళీల భర్తీ వంటి సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా ఎన్నో సామాజిక సమస్యలపై స్పందించి విద్యార్థుల లో సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాలను చేపట్టింది అని తెలిపారు.యూనివర్సటీలలో తిష్టవేసిన దేశ వ్యతిరేక శక్తులను తరిమి కొట్టి యూనివర్సిటీ లను కాపాడిన ఘనత ఏబీవీపి కే దక్కుతుంది అని, తెలంగాణ ఉద్యమంలో లక్షలాదిమంది విద్యార్థలను పోరాటం లో భాగస్వాములను చేసి ముందుండి కొట్లాడిన ఏబీవీపి, రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించి తెలంగాణ విద్యార్థుల దమ్ము ను అప్పటి యూపీఏ ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది అని, విద్యార్థులు ఏబీవీపి చేపట్టే అనేక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఏబీవీపి పూర్వ కార్యకర్తలు డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్,ఏబీవీపి పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె కుమార్, పెండ్యాల గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఏబీవీపి నాయకులు మహేష్,సాయి,రవి, శివ, మనోజ్, ఇమ్రాన్,హర్ష,అక్షయ,శివాని, శిరీష,అనూష,హారతి,సరిత లతో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# నాలాపై అక్రమ భవనం స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు

## భవనం స్లాబ్ కూల్చివేత



**కుత్బుల్లాపూర్ జూలై 9 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 సుభాష్ నగర్ గంపల బస్తి లో నాలాకు ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూడంతస్తుల భవనం నిర్మించారు. ఈ నిర్మాణంపై పలుమార్లు సర్కిల్ డిసి కి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు సదరు భవన నిర్మాణ దారునికి రెండు మార్లు నోటీసులు ఇచ్చారు. అయినా నిర్మాణదారుడు మాత్రం తమకేమీ పట్టనట్టుగా భవన నిర్మాణాన్ని కొనసాగిస్తూ ఉండడంతో వెంటనే అధికారులు తమ సిబ్బందితో అక్కడకు వెళ్లి పై అంతస్తులో ఉన్న స్లాబ్ నిర్మాణాన్ని కూల్చివేశారు.

# పేద విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

## పెద్ద మనసు చాటుకున్న "ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్"



**హైదరాబాద్, జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూబ్లీహిల్స్ నియోజకవర్గం, కార్మిక నగర్ ప్రాంతంలోని టీ హోప్ సంస్థ భవనంలో నిరుపేద విద్యార్థులకు ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ తరపున స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో సంస్థ తరపున బ్యాగుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరికొన్ని పాఠశాలల్లోనూ అందించబోతున్నట్లు తెలిపారు. సంస్థ సామాజిక కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గోగికర్ రోహిత్, ప్రధాన కార్యదర్శి మేకల కార్తీక్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ బైకాని శ్రీశైలం యాదవ్, ట్రెజరర్, ముద్దపురం అభిజ్ఞ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ లోకేష్ వెంకట్రావు, మరియు మస్తుర్తి రాజు తెలిపారు.

# మొక్కలు నాటి సంరక్షించటం మనందరి బాధ్యత

## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, ఇతర అధికార ప్రముఖులు,నాయకులు

## -కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వెల్లడి



**శేరిలింగంపల్లి,జూలై 9 (వార్తాప్రభ)**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డీ లో గల జర్నలిస్ట్ కాలనీ కో - ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆఫీసు ఆవరణలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,యూబీడి డిప్యూటీ డైరెక్టర్ అనిల్,మేనేజర్ విక్రమ్ చంద్ర మరియు కాలనీ వాసుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నాటారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు.నాటిన మొక్కలను వృక్షంలా నీరు పోసి పెంచాలన్నారు.మొక్కలు నాటి సంరక్షించడం మన బాధ్యత అన్నారు.మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,యూబీడి డిప్యూటీ అనిల్, మేనేజర్ విక్రమ్ చంద్ర,జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ట్రెజరర్ కైలాష్,జాయింట్ సెక్రెటరీ హనుమంత్ రావు,సైద రెడ్డి,సురేందర్,నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రమణ,వెంకట కృష్ణ రెడ్డి, అవధాని,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి , సీనియర్ నాయకులు, జంగయ్య యాదవ్,సత్యనారాయణ,శేఖర్,ప్రసాద్,సునీల్, రాజు,యాదయ్య,శ్రీను,నర్సింగ్ రావు,నగేష్,కాలనీ వాసులు,కార్యకర్తలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బల్కంపేట రేణుక ఎల్లమ్మ కళ్యాణం కు........ పట్టు వస్త్రాలు సమర్పించిన అంజలి యాదవ్,జోగిని వైష్ణవి దేవి



**కూకట్ పల్లి, జులై 9 (వార్తాప్రభ)**:భాగ్యనగరంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు అంజలి యాదవ్,జోగిని వైష్ణవి దేవి లు సమర్పించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం కు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తీర్ల ప్రసాదాలు స్వీకరించారు.

# వీలైనంత త్వరగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేయిస్తాం - కొలన్ హనుమంత్ రెడ్డి



**దుండిగల్ జూలై 9 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్, శంబీపూర్ గ్రామం కె.వి ఆర్, స్ప్రింగ్ వుడ్స్ , ప్రణీత్ నాటురల్ బౌంటీ, ల్యక్ రిడ్జ్ కాలనీలో తీవ్రమైన 3 -ఫేస్ కరెంటు ఇబ్బంది ఉండటంతో మంగళవారం కాలనీవాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సమస్య పై వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందించి వీలైనంత త్వరగా అధికారులతో మాట్లాడి శంబీపూర్ లో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

## వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూలై 9 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ, డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన ప్రజలు మంగళవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లాల్ సాహెబ్ గూడలో మునుపెన్నడూ లేనివిధంగా నీటి సరఫరా వారానికి ఒకసారి జరుగుతుందని, అదేవిధంగా డి.పోచంపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నీటి కనెక్షన్ లు అందించి నియోజకవర్గంలో నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఎడిటోరియల్

## చంద్రబాబు తెలంగాణాలో ఎంట్రీ...బీఆర్ఎస్ బలోపేతం!

చంద్రబాబు ఇటీవల తెలంగాణాలో ఎంట్రీ ఇచ్చారు. అది కూడా భాగ్యనగరం అంతా పసుపు మయం అయ్యేలా భారీ హోర్డింగులు ఫ్లెక్సీలు బ్యానర్లతో అతి పెద్ద హడావుడి జరిగింది. ఏపీకి నాలుగవ సారి సీఎం అయ్యాక తొలిసారి హైదరాబాద్ వచ్చిన బాబుకు బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి భారీ స్వాగతం లభించింది. ఇక తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డితో ఏపీకి సంబంధించిన విభజన సమస్యల మీద చర్చించిన చంద్రబాబు ఆ తరువాత తెలంగాణా తెలుగుదేశం పార్టీ మీటింగులో కీలక వ్యాఖ్యలు చేసారు. రానున్న కాలంలో తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని ఆయన చెప్పడంతో రాజకీయంగా అది అతి పెద్ద చర్చగా మారింది. మరో వైపు చూస్తే చంద్రబాబు 2019 నుంచి 2024 వరకూ అయిదేళ్ళ పాటు తెలంగాణాలో టీడీపీని పట్టించుకోలేదు. ఆయన తన మొత్తం దృష్టిని అంతా ఏపీ మీదనే పెట్టారు. అధికారం మళ్లీ అక్కడ దక్కించుకున్నారు. ఇపుడు అదే ఊపుతో తెలంగాణాలో సైతం పార్టీని పటిష్టం చేయాలని చూస్తున్నారు. అయితే తెలంగాణాలో టీడీపీ దూకుడు చేసినా లేక చంద్రబాబు ఎంట్రీ బలంగా ఉన్నా ఆ పరిణామాలు ఎలా ఉంటాయన్న దాని మీద చర్చ సాగుతోంది. బాబు ఎంత బలంగా తెలంగాణా వైపు వస్తే అంతే బలంగా బీఆర్ఎస్ ఊతం వచ్చినట్లుగా ఉంటుందని అంటున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ ఒక ఎమోషన్ ని ముందు పెట్టుకుని ఎదిగిన పార్టీ. ఆ పార్టీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో వరసగా ఓటమి పాలు అయింది. ఇపుడు బీఆర్ఎస్ పైకి లేవాలీ అంటే ఒక బలమైన ఎమోషన్ కావాలి. నిజానికి రేవంత్ రెడ్డి దెబ్బతో బీఆర్ఎస్ పూర్తి స్థాయిలో కుదేలు అయింది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలు చూస్తే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ నుంచి ఏకంగా ఇరవై శాతం ఓట్లను బీజేపీ తీసుకెళ్ళింది అంటే గులాబీ పార్టీ ఎంత దెబ్బ తిన్నదీ అర్థం అవుతుంది. దాంతో టీఆర్ఎస్ ని స్థాపించాక డిపాజిట్లు రాని ఎన్నిక అంటే ఇదే అని అంతా అంటున్నారు. ఇక కేసీఆర్ కుమార్తె కవితకు బెయిల్ కోసం అటు హరీష్ రావు ఇటు కేటీఆర్ ఇద్దరూ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఢిల్లీ టూర్లు బీజేపీతో సర్దుబాటు కోసం అని కూడా అంటున్నారు. ఇదే విధంగా గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి. అయితే తెలంగాణాలో బీఆర్ఎస్ ఎన్నడూ లేని విధంగా అత్యంత బలహీనంగా ఉంది. బీఆర్ఎస్ ఎంత బలహీనపడితే అంతలా బీజేపీ రాజకీయంగా లాభపడుతుంది. ఇది పార్లమెంట్ ఎన్నికల్లో అంతా చూశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ని దగ్గరకు తీసి బలోపేతం చేయాల్సిన అవసరం అయితే బీజేపీకి లేదు అని అంటున్నారు. మరో వైపు రేవంత్ రెడ్డి బిజినెస్ పాలిటిక్స్ తో కార్పోరేట్ లెవెల్ లో ఢిల్లీలో మంత్రులను కలుస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వమని ఆయన అడుగుతున్నారు. ఇలా తెలంగాణాలో రాజకీయ సన్నివేశం ఉన్న వేళ చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. చంద్రబాబు తెలంగాణాలో ఎంట్రీ ఇస్తే అది బీఆర్ఎస్ కే లాభం అని అంటున్నారు. గత ఏడెనిమిది నెలలుగా ఎలాంటి పొలిటికల్ స్టఫ్ లేక ఇబ్బంది పడుతున్న బీఆర్ఎస్ కి ఇపుడు కావాల్సినంత కంటెంట్ అయితే చంద్రబాబు ఇచ్చారని అంటున్నారు. బాబు ఎంట్రీ తరువాతనే ఇలా కావాల్సినంతగా పొలిటికల్ సరుకు బీఆర్ఎస్ కి దొరికింది అని అంటున్నారు. జాబ్ హోల్డర్స్ లో చూస్తే ఇంకా పెద్ద ఎత్తున తెలంగాణా ఉద్యమకారులు ఉన్నారు. వారింకా పూర్తి స్థాయిలో కాంగ్రెస్ వైపు మళ్లడం లేదు అని అంటున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు బీఆర్ఎస్ పొలిటికల్ ఆక్సిజన్ ని చంద్రబాబు అందిస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. నిజానికి చంద్రబాబు టైంలోనే తెలంగాణా మలివిడత ఉద్యమం స్టార్ట్ అయింది. బాబు కేబినెట్ లో డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కేసీఆర్ తన పదవికి టీడీపీకి రాజీనామా చేసి 2000లో టీఆర్ఎస్ ని స్థాపించారు. అలా బాబు మీదనే యుద్ధం అన్నట్లుగా తెలంగాణా ఉద్యమం సాగింది. దాంతో తెలంగాణా ఉద్యమానికి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు చంద్రబాబు తరువాత కాలంలో మద్దతు తెలిపినా కూడా బాబు మీద ఆ ఇంప్రెషన్ అయితే తెలంగాణాలో బలంగా ఉంది.

## ఎన్టీటీపీఎస్ లో ప్రమాదం

- ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు
- బాధితులకు కార్మిక శాఖ మంత్రి సుభాష్ పరామర్శ





**ఇబ్రహీంపట్నం జూలై 09(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ ఐదో దశలో సోమవారం అర్ధరాత్రి బాయిలర్ ప్రమాదం జరిగి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డాడు. 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన ఐదో దశలో బాయిలర్ మరమ్మతులకు గురైంది. విధుల్లో ఉన్న పర్మినెంట్ ఉద్యోగి చక్రధర్, కాంట్రాక్టు కార్మికుడు అప్పారావు బాయిలర్ మర మ్మతులు చేస్తుండగా అకస్మాత్తుగా డోర్ లు ఓపెన్ అయ్యాయి. బాయిలర్ వేడి ఫ్లై యాష్ బంక మట్టి కాంట్రాక్టు కార్మికుడు, పర్మినెంట్ ఉద్యోగిపై పడ్డాయి. కాంట్రాక్టు కార్మికుడు అప్పారావు శరీరం శరీరం 60 శాతం కాలిపోగా, పర్మినెంట్ ఉద్యోగి చక్రధర్ 20 శాతం కాలినట్లు తెలిసింది. గాయప డిన ఇద్దరిని చికిత్స నిమిత్తం గొల్లపూడిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరిని వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్సనందిస్తున్నారు.

**బాధితులకు మంత్రి పరామర్శ** ప్రమాదంలో గాయపడి గొల్లపూడి ఆంధ్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి దేవినేని ఉమా పరామర్శించారు. బాధితు లకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాదం గురించి అడిగి తెలుసు కున్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్టీటీపీఎస్ లో జరిగిన ప్రమాదంపై సమగ్రవిచారణ జరిపిస్తామ న్నారు. గత త ఐదు ఏళ్లలో జరిగిన దురాగతాలు, ఎన్నికల ముందు హడావిడిగా ఐదో దశను ప్రారంభించడమే ఈ దుర్ఘటనకు కారణమన్నారు.

**ఎన్టీటీపీఎస్ లో ఆగని ప్రమాదాలు** ఎన్టీటీపీఎస్ లో ప్రమాదాలు ఆగడం లేదు. గతంలో ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయిన అధికారులు భద్రతా చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ఏడాది క్రితం ఐదో దశలో లిఫ్ట్ తెగి బిహార్ కు చెందిన ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. లోకో షెడ్ లో షంటింగ్ చేస్తున్న వ్యాగన్ ఢీకొని ఓ కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. అదే లోకో షెడ్ లో ఇటీవల ప్రమాదం జరిగి మహిళా కార్మి కురాలి కాళ్లు, చేతులు తెగిపోయాయి. తరచూ ప్రమాదాలు జరుగుతుంటే నియంత్రించలేక అధి కారులు చేతులెత్తేస్తున్నారు.

## విద్యార్థులు అందరూ ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఆర్ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మాజేటి సతీష్‌కుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాలో ఇటీవలే స్టూడెంట్స్ మీడియా సెంటర్ ని ఆధునీకరించారు. అలా ఆధునీకరించిన స్టూడెంట్ మీడియా సెంటర్‌ను సతీష్‌కుమార్, మాజేటి లక్ష్మీలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. వాటికి అనుగుణంగా తమ కళాశాలల కమిటీలు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు. తద్వారా విద్యార్థులకు మరింత విజ్ఞానాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు కేవలం తరగతి గదిలో బోధనలే కాకుండా డిజిటల్ పద్దతుల్లో పాఠ్యాంశాలను అందించేందుకు మీడియా సెంటర్‌ను నిర్వహిస్తున్నామన్నారు. దానిని మరింత ఆధునీకరించి తీర్చిదిద్దినట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కు మెమోరాండం ఇచ్చిన గొల్లపూడి-జక్కంపూడి రైతులు



**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిన్నఅవుటపల్లి నుంచి కాజ వరకు నిర్మిస్తున్న తూర్పు బైపాస్ మార్గంలోని గొల్లపూడి-జక్కంపూడి వద్ద సర్వీసు రోడ్డు లేకపోవటం వల్ల ఎదుర్కొంటున్నసమస్యలపై ఆ ప్రాంత రైతులు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కలిసి మెమోరాండం అందజేశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం తెలుగుదేశం నాయకులు బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో గొల్లపూడి-జక్కంపూడి రైతులు ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి వినతి పత్రం అందజేసి వారి సమస్యలు చెప్పుకోవటం జరిగింది. గొల్లపూడి-జక్కంపూడి మార్గంలో సర్వీసు రోడ్డు లేకపోవటం వల్ల చుట్టూ తిరిగిరావాల్సి వస్తుందని ...అందువల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు ఎంపి కేశినేని శివనాథ్ కి తెలియజేసుకున్నారు. అలాగే హైటెన్షన్ టవర్స్ ఏర్పాటు తాలుకా రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కోరటంతో పాటు, గొల్లపూడి లెవల్ క్రాసింగ్ వద్ద నిర్మించిన ఆరు మీటర్ల ఆర్.యు.బి సరిపోవటం లేదని, మరోక ఆర్.యు.బి ఏర్పాటు చేయించేందుకు కృషి చేయాలని కోరారు. వీరి సమస్యలపై ఎంపి కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పనులు జరిగేలా చూస్తానని చెప్పారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ బొమ్మసాని సుబ్బారావు, రైతులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూడపాటి పద్మకర్, వడ్లమూడి జగన్ మోహన్ రావు, వడ్లమూడి చలపతిరావు, చిగురుపాటి నాగరాజు, కాటమనేని పూర్ణచంద్రరావు, బొమ్మసాని రాజశేఖర్, పొన్నం భీముడు, బుక్యా సైదులు, చిట్టినేని వెంకటేశ్వర్లు, ఇరుగులపాటి రంజిత్, అలూరి సత్యనారాయణ, రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా "జనసేన" బండి విజయ్ పుట్టినరోజు వేడుకలు.

- పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన జనసేన శ్రేణులు



**మచిలీపట్నం,జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ నాయకులు బండి విజయ్ పుట్టినరోజు పురస్కరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలు జరపటమే కాక, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జనసేన పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాల్లో మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ పాల్గొన్నారు. ముందుగా అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ, 22 డివిజన్ లో సంకులనాని, శాయన శివ ల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వెనుకబడిన తరగతుల విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ జరిగింది. అనంతరం హాస్టల్లోని సమస్యలను వార్డెన్ బండి రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు ఫ్యాన్ల కొరత ఉందని తెలియజేయగా వెంటనే స్పందించిన బండి రామకృష్ణ యుద్ధ ప్రాతిపాదికన 5 సీలింగ్ ఫ్యాన్ లను తెప్పించి వార్డెన్ కు అందజేశారు. అనంతరం పరాస్ పేట సెంటర్ లో కొట్టే వెంకట్రావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగిందిఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ కంటేనే తల్లిదండ్రులు కాదని, సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న ప్రతి ఒక్కరిని మన తల్లిదండ్రులుగా భావించి గౌరవించాలన్నారు. జనసేన పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనటం అత్యంత ఆనందాన్ని ఇస్తుందని, మీ అందరి ఆశీస్సులు బండి విజయ్ డానిల్ కు ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదివే అవకాశం తనకు కలగలేదని, ఎనిమిది సంవత్సరాల వయసు నుండి హోటల్ లో పని చేస్తూ కష్టపడి, క్రమశిక్షణతో అంచలంచలుగా వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తూ బందరు ప్రజల ఆశీస్సులతో మీ అందరి గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నా అన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి ఉన్నతమైన స్థానానికి ఎదగాలని, తన జీవితంలో పడిన కష్టాలు ఎదుర్కొన్న సమస్యలు విజయాలను విద్యార్థులతో వారు పంచుకున్నారు. అన్నపూర్ణ వృద్ధాశ్రమం ప్రతినిధి కరెడ్ల సుశీల మాట్లాడుతూ కరోనా సమయంలో బండి రామకృష్ణ సేవలు ఎనలేనివని, వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం వల్ల వారు పడే మానసిక బాధ వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ కార్పొరేటర్ నాగఛాయాదేవి మాట్లాడుతూ మన జన్మకు కారకులైన మాతృమూర్తులను విస్మరించడం, వారిపట్ల అమానుషంగా ప్రవర్తించడం నేటి సమాజంలో జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధుల ఆశ్రమం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యంగా భర్తను కోల్పోయి పిల్లలకు దూరంగా వృద్ధాప్యంలో ఒంటరి జీవితాన్ని గడిపే మహిళల సంఖ్య నానాటికి పెరిగిపోతుందని, తల్లిదండ్రుల పట్ల పిల్లలు మానవత్వంతో వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, బొమ్మ సానినరేష్ మహమ్మద్ సమీర్, వంపు గడవల చౌదరి,కూనపురెడ్డి ప్రసాద్,పినిశెట్టివేణు, గంపల కృష్ణ, మణి బాబు, కొండ మేస్త్రి,కర్రి మహేష్, పాలసురేశ్, తోట భాస్కర్, యశ్వంత్, పినిశెట్టి కుమారి, తోటరాజేష్,సుదర్శన్,వడ్డీ చిరంజీవి,తిరుమలశెట్టి రాజు, ఉడుములబుజ్జి, కర్ర రామకృష్ణ,బండికరుణాకర్, రామినాయుడు,గున్నంవాసు సోమేశ్,రాంజ్యోతి, నూకల గణేష్, కొల్లపల్లి గణేష్, కొండిశెట్టి హర్ష,సాయి కృష్ణ, కొక్కులక్ష్మణ, మంత్రి పృద్వి, బావిరెడ్డి మురళి, వాలిశెట్టి నాగేంద్రం, వడ్డీ హరిసాయి, అనిశెట్టి మురళి,మాదాసునాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న లారీ పట్టివేత



**ఇబ్రహీంపట్నం, జూలై 8 (వార్తా ప్రభ ప్రతినిధి):-** అక్రమంగా రేషన్ బియ్యం రవాణా చేస్తున్న లారీని ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఏపీ 07 టీజీ 2484 నెంబరు గల లారీపై అనుమానంతో పోలీసులు నిలిపివేశారు. విచారించగా లారీలో రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు కనుగొన్నారు. డ్రైవర్ షేక్ సుల్తాన్ భాష విచారించగా పొదిలి రోడ్డు దర్శి ప్రకాశం జిల్లా చెందిన మలిగిరెడ్డి నరసింహారెడ్డి గా తెలిపాడు. మధ్యప్రదేశ్ కు తరలిస్తున్నట్టుగా,లారీలో సుమారు ఏడు లక్షల 50వేల విలువైన పిడిఎస్ రైస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇబ్రహీంపట్నం సీఐ ఎం సత్యనారాయణ లారీని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాచర్ల ఎస్సైగా ఇమ్మానియేల్



**మార్కాపురం,జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రకాశం జిల్లా, రాచర్ల ఎస్సైగా పందిటి ఇమ్మానియేల్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి ఎం బాలసుందర్రావు ఆయనను రాచర్ల ఇంచార్జ్ ఎస్సైగా నియమించారు. ఈ మేరకు మంగళవారం ఇమ్మానియేల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న పి సుబ్రహ్మణ్యం ఆయన సొంత జిల్లా తిరుపతికి బదిలీ అయినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మరియు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆలయమునకు విచ్చేయగా దేవాదాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మరియు కమీషనర్ ఎస్ సత్యనారాయణ, మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు లు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. అనంతరం వీరికి శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి దర్శనం, శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనం కల్పించారు. అలాగే వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా దేవాదాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి గారు మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి గారు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిసిన సిద్ధార్థ వాకర్స్

- పెన్నులూ... నోట్ బుక్స్ అందజేత



**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీలోని సిద్ధార్థ వాకర్స్ క్లబ్ సెక్రటరీ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వాకర్స్ సభ్యులు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుస్తకాలు,పెన్నులు అందజేశారు.. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె.శ్రీనివాస శేఖర్, నరసింహారావు, కార్యవర్గ సభ్యులు అమరేంద్ర బాబు, నాగభూషణం పాల్గొన్నారు.

## పురుగు మందుల దుకాణాలపై విజిలెన్స్ తనిఖీలు



**చేజర్ల జులై 09 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లిలో ఉన్న ఎరువులు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేయుటకు కమిషనరేట్ నుండి స్క్వాడ్ వచ్చి తనిఖీ చేయడం జరిగినది. దానిలో భాగంగా కనిగిరి ఏడిఏ శ్రీరమణ నెల్లూరు కార్యాలయం నుండి ఏడిఏ డిఏఓ నర్సోజారావు పొదలకూరు ఏడిఎ శివ నాయక్ మరియు విజిలెన్స్ సిఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఎరువులు పురుగు మందుల రిజిస్టర్లు బిల్లు బుక్కులను మరియు స్టాకును పరిశీలించారు. నాణ్యమైన ఎరువులు పురుగు మందులు విత్తనాలు రైతులకు సరఫరా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వము స్క్వాడ్లు వేసి పర్యవేక్షిస్తుందని వారు తెలిపారు. వారి వెంట చేజర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి వుఖ్యం శశిధర్ ఏఈఓ వెంకటేశ్వర్లు విజిలెన్స్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ జన్మదిన వేడుకలు.



**కైకలూరు జూన్ 9 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు ఈ రోజు కైకలూరు వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుక సందర్భంగా నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, కలిదిండి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, నాలుగు మండలాల లోని వివిధ గ్రామ సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దూల నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నెమలమ్మ హిత బోధ




దైవ భక్తి భాగ్యము
మోక్షానికి ద్వారము
తను నమ్మిన భక్తులు
దైవానికి ఇష్టులు
ఆధ్యాత్మిక చింతన
కల్గించును సాంత్వన
దినదినము ఎదుగుటకు
బలమైన వంతెన
హృదయ శుద్ధి హేమము
మలినమైతే హేయము
దైవ భక్తి సాధన
పరమపురికి మార్గము
మనశ్శాంతి స్వర్గము
ప్రసాదించు దైవము
ఆధ్యాత్మిక క్షేత్రము
పంచిపెట్టు మోదము

**-గద్వాల సోమన్న**
9966414580

# ఓ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలి తీసుకుంతుంది

**ఓ నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని వీధి పాలు చేస్తోంది శిరస్త్రాణం (హెల్మెట్) ఉపయోగించండి నిండు ప్రాణాన్ని కాపాడుకోండి**




**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఓ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకొంటుంది.ఓ నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని వీధి పాలు చేస్తోందని అందుకే ప్రతి ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరి గా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని భవానిపురం సెక్టార్ ట్రాఫిక్ సి ఐ బి వెంకటేశ్వరరావు (బి వి రావు)పిలుపునిచ్చారు.గొల్లపూడి లోని పోసాని నరసింహారావు చౌదరి జిల్లా ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు,హెడ్ మాస్టర్ ,బోధనా సిబ్బంది, ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సి ఐ బి వి రావు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోకుండా ఉండాలంటే అందరూ తప్పనిసరి గా హెల్మెట్ పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఓ ప్రమాదం జరిగిన సంఘటన లో పొరపాటు గా ఆ వ్యక్తి మృత్యువాత పడితే అప్పటికి వరకూ ఎంతో ఆనందంగా వున్న ఆ కుటుంబ సభ్యులు మనోవేదన వర్ణానాతీతమైనదన్నారు.రోడ్డు ప్రమాదానికి కారణం ఎక్కువ శాతం మానవ తప్పిదాలే నన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎక్కువగా ప్రమాదాలు నివారించొచ్చున్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.ముఖ్యంగా హెల్మెట్ ధారణ విషయంలో అశ్రద్ధగా ఉండొద్దని సి ఐ బి వి రావు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో భవానీపురం ఏరియా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. వేంకటేశ్వర రావు తో పాటుగా స్కూల్ హెడ్మాస్టర్ ఎల్ నాగలక్ష్మి , కమలేశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే కామినేని ని సత్కరిస్తున్న ఆచవరం సర్పంచ్ కట్టా నాగరాజ్ గౌడ్.

**ఆచవరం మంచినీటి చెరువు తవ్వటకు అనుమతులు ఇప్పించాలని వినతి పత్రం.**



**కైకలూరు జులై 9 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, ఆచవరం గ్రామ సర్పంచ్ కట్టా నాగరాజు గౌడ్ ఈరోజు కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ను పూలదండతో సాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆచవరం గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ కట్టా నాగరాజు గౌడ్ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కు ఆచవరం గ్రామ మంచినీటి చెరువు పూడికతీత, మరియు లోతు తవ్వడానికి అనుమతులు ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యే ను కోరారు. మంచినీటి చెరువు పూడిపోవడం వలన గ్రామస్తులు అవసరాలకు సరిపడ నీరు అందించలేక పోవుతున్నామని దయచేసి ఆచవరం గ్రామ మంచినీటి చెరువు తవ్వకోవడానికి మరమ్మత్తులు , పూడికతీత,అనుమతులు ఇప్పించాలని ఆచవరం గ్రామ సర్పంచ్ కట్ట నాగరాజ్ గౌడ్ మరియు గ్రామస్తులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఆచవరం సర్పంచ్ తో పాటు బుర్ల రాంబాబు, ఏకుల కిట్టయ్య, కట్ట నాగబాబు,బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి.

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.**

**గ్రామీణ యువజన వికాస సమితి, అంజనాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా.**



**అవనిగడ్డ: జులై 9(వార్తాప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ సమస్య పరిష్కారానికి విస్తృత అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సహకారంతో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇక్కడ ఉద్యోగ అవకాశాలు లేక యువత తెలంగాణ, కర్ణాటక వెళ్లాల్సి వస్తోందన్నారు. తమ ప్రభుత్వంలో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామం వెళ్ళినా గత ఐదేళ్లలో ఉన్నత విద్య పూర్తి చేసిన నిరుద్యోగ యువత కనిపిస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆలోచన చేస్తున్న సమయంలో అంజనాస్ ఫౌండేషన్ వారు ముందుకు రావటంతో వారితో కలిసి జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువతీ యువకులు తమకు నచ్చిన కంపెనీలో ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్ పొందాలని కోరారు. ఇంకా మరిన్ని కంపెనీలను ఆహ్వానించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ ప్రాంత యువత కోసం మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని, త్వరలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం కూడా ఏర్పాటు చేసి యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. అపోలో ఫార్మసి, టాటా టెక్నాలజీస్, స్నిడర్ ఎలక్ట్రిక్, సుప్రజిత్, మథర్ సన్ సుమీ సిస్టం లిమిటెడ్, యామ్ ఫెనోల్, రిలయన్స్ డిజిటల్, ఎయిర్ టెల్ తదితర కంపెనీల తరపున హెచ్ఆర్ మేనేజర్లు విచ్చేయగా అధిక సంఖ్యలో యువత జాబ్ మేళాకు తరలివచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్యక్రమాన్ని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వీ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# ఇసుక లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం లేకుండా త్వరితగతిన వినియోగదారులకు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా.జి సృజన అధికారులను ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కంచికచర్ల మండలం కీసర ఇసుక నిల్వ పాయింట్ వద్ద జరుగుతున్న విక్రయాలు, లోడింగ్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ సృజన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఇసుక విధానంలో ప్రస్తుతం నిల్వ ఉన్న ఇసుకను జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ధారించిన నామమాత్ర రుసుమును మాత్రమే వసూలు చేసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలో ఎనిమిది ఇసుక నిల్వ డిపోలైన కంచెల, మాగల్లు, కొడవటికల్లు, అల్లూరిపాడు, అనుమంచిపల్లి, పోలంపల్లి, కీసర, మొగులూరు వద్ద నుండి ఇసుక విక్రయాలు జరుగుతున్నాయన్నారు. కీసర స్టాక్ పాయింట్ వద్ద 2 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. అన్ని విక్రయ కేంద్రాల వద్ద వినియోగదారులకు త్రాగునీరు, టెంట్ వంటి మౌలిక వసతులను కల్పించాలన్నారు. నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ఇసుక, ధరలను గనుల శాఖ వెబ్ సైట్లో ఉంచడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్ర 6 గంటల వరకు ఇసుక విక్రయాలు జరపాలన్నారు. రోజు వారి ఇసుక విక్రయాలు, నిల్వ వివరాలను రాత్రి 8 గంటల లోపు గనుల శాఖ పోర్టల్లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ధారించిన టన్ను ఇసుక ధరల వివరాలను స్టాక్ యార్డ్/డిపోలలో వద్ద ప్రదర్శించాలన్నారు. ఒక వ్యక్తి రోజుకి 20 టన్నుల ఇసుక మాత్రమే తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. నిల్వ కేంద్రాలలో ఇసుక విక్రయ కార్యకలాపాలను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. నిర్మాణ అవసరాలకు మించి ఇసుక నిల్వ చేసిన రీసేల్ చేసిన ఇతర రాష్ట్రాలకు తరలించిన జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఒకే బ్యాంకు అకౌంట్ తో అనుసంధానమై ఉండటం వల్ల లావాదేవీలకు వినియోగించే క్యూ ఆర్ కోడ్ విషయంలో కొంత ఆలస్యమవుతున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బ్యాంకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు ప్రాథమిక దశలో క్షేత్ర స్థాయిలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు త్వరితగతిన లోడింగ్ ప్రక్రియ పూర్తయేలా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో టి డి ఆర్ బాండ్ల లో అనేక కుంభకోణాలు జరిగాయన్న టీడీపీ నేత బుద్దా వెంకన్న




**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసీపీ ప్రభుత్వం లో వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి దోచుకున్నట్లు ఆధారాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. ఈ కుంభకోణం పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డీజీపీ ని కలిసి బుద్దా వెంకన్న వివరాలను అందించారు.వైయస్ సీఎంగా ఉన్నప్పుడు జగన్ 42వేల కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు.అంతే గాకుండా జగన్ సీఎంగా ఇసుక, గనులు, మద్యం, భూముల మీద దోపిడీ చేశాడన్నారు.టి.డి.ఆర్ బాండ్ల విషయంలో కూడా జగన్ కుంభకోణానికి పాల్పడ్డాడు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కొత్త మోసం వెలుగులోకి వచ్చిందని బుద్దా వెంకన్న ప్రకటించారు.ప్రభుత్వ స్థలం గజం 2వేలు ఉన్న ప్రాంతంలో ఎకరాలు చొప్పున వైసీపీ నేతలు కొనుగోలు చేశారు. అక్కడ భూముల ధరలు పెంచే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది.కుట్రతో గజం రెండు వేలు ఉన్న చోట గజం ముప్పైవేలు పెంచారు. ప్రభుత్వానికి అవసరం లేకపోయినా.. ఆ భూములను కోనుగోలు చేసేలా బాండ్లు తీసుకున్నారు.ఇది వేల కోట్ల రూపాయల కుంభకోణం.. ప్రధాన పాత్రధారి సీఎం జగన్ అని ఆరోపించారు.సీఎం పేషీ నుంచి కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి భూమి ధరలు పెంచేలా ఒత్తిడి తెచ్చారన్నారు.మున్సిపల్ శాఖ మంత్రిగా నారాయణ వచ్చాక ఈ బాగోతం బయట పడిందని జగన్ దోచుకున్న లక్షల కోట్లు కట్టించే వరకు తాను పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.నేడు నిజాయతీగల డీజీపీ ఉన్నందున.. ఈ కుంభకోణం వివరాలు మొత్తం వివరించాననిఏ విధంగా దోపిడీ చేశారు.. ఎవరెవరి పాత్ర ఎలా ఉందనే అంశాలను కూడా చెప్పానుఎ1 ముద్దాయిగా జగన్ చూపించి, సీఐడీ తో విచారణ చేయించాలని కోరాను.డీజీపీ కూడా ఇంత పెద్ద కుంభకోణం జరిగినట్లు తెలుసుకుని ఆశ్చర్యపోయారన్నారు.టి డి ఆర్ బాండ్ల విషయంలో జరిగిన అవకతవకలను పరిశీలించి సీఐడీకి కేసు అప్పగిస్తామని డీజీపీ చెప్పారు.జగన్ మోసాలు, అక్రమాలు బయట పెట్టేవరకు తన పోరాటం కొనసాగుతుందని ఘంటా పథంగా ప్రకటించారు.జగన్ ను ముందు సీఐడీ అధికారులు తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తేనే.. అసలు విషయాలు బయటకు వస్తాయనిఈ కేసు నిగ్గు తేల్చే వరకు కూడా నా పోరాటం చేస్తూనే ఉంటాననిఅసలు స్థలం రేటు గతంలో ఎంత.. వైసీపీ వాళ్లు కొన్నాక ఎంత పెంచారు.. ఆ తర్వాత ఎలా చేతులు మారాయి.ఈ మొత్తం వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉంది.. పాత్రధారులు, సూత్రధారులు ఎవరో విచారణలో మొత్తం బయటకు వస్తాయన్నారు.ఈ కుంభకోణం అల్లాఉద్దీన్ అద్భుత దీపంలా జగన్ చేశాడుపేదల నుంచి తక్కువ ధరకు కొని.. పది రెట్లకు ప్రభుత్వానికే అమ్ముకోవడం అంటే సీఎం పాత్ర లేకుండా జరిగే అవకాశమే లేదుతిరుపతి, వైజాగ్, తాడేపల్లి గూడెం తో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఇది జరిగింది.. నేను అప్రాంతాలకు కూడా వెళతా ...వేల కోట్ల కుంభకోణం కాబట్టే... నేను ఈ పోరాటం న్యాయం జరిగే వరకు చేస్తా....అవసరం లేకపోయినా.. ఎందుకు పనికిరాకపోయినా.. తక్కువ ధరకు కొని.. మార్కెట్ ధర పెంచుకుని దోపిడీ చేశారు.జగన్ చేసిన కుంభకోణాలన్నీ పైకి కనిపిస్తాయి.. ఈ కుంభకోణం మాత్రం ఎవరికీ కనిపించకుండా చేశారు .మళ్లీ తానే అధికారంలోకి వస్తానని అడ్డగోలుగా చేశారు.. ఇప్పుడు ఆయనే ముందు జైలుకు వెళతారని బుద్దా జోష్యం చెప్పారు.

# జ్ఞానం శీలం ఏకత ఏ బి వి పి విధానం

- **దేశంలో 55 లక్షల మైలు రాయి దాటిన ఏకైక విద్యార్థి సంఘం ఏ బి వి పి**
- **వైభవంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 76 ఆవిర్భవ దినోత్సవ వేడుకలు**




**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ జాతీయ నాయకులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పి.బి.సిద్ధార్థ కళాశాల నుండి బందర్ రోడ్డు ఫుడ్ కోర్ట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శిఖామణి సెంటర్లో ఉన్న స్వాతంత్ర సమరయోధులు బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో వందలాదిమంది విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యాగంటి వెంకట గోపి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వెంకట గోపి గారు మాట్లాడుతూ జ్ఞానం శీలం ఏకత అనే మూడు ప్రత్యేకతలతో ప్రారంభమైన విద్యార్థి సంఘం జాతీయ భావమే శ్రేయస్సుగా విద్యార్థుల్లో నిత్యం దేశభక్తి భావం పెంచుతూ విద్యార్థులందరినీ దేశం వైపు నడిపిస్తూ గత 76 సంవత్సరాల నుంచి భారత దేశంలో అత్యున్నత విద్యార్థి సంఘంగా ఎదిగింది ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థు సంఘం గా ఎబివిపి అని చెప్పడానికి ఏబీవీపీ కార్యకర్తగా గర్వంగా ఉందన్నారు. అంతేకాకుండా స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా దేశంలో ఉన్నటువంటి విదేశీ భావాలకి ఎదురు పోరాడుతూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వందలాది మంది ప్రాణాలు త్యాగం చేసినటువంటి ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు. దేశవ్యాప్తంగా 55 లక్షలకు పైగా సభ్యులు ఉన్నటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ. అంతే కాకుండా ఏబీవీపీ తీసుకున్నటువంటి ఆర్టికల్ 370 రద్దు కోసం మొదటి రోజు నుంచి కూడా నిలబడి దాన్ని సాధించిందని ఓటర్ యొక్క వయస్సు 21 నుంచి 18 కి రావడం ఏబీవీపి విజయం అన్నారు. గత 76 సంవత్సరాల నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎమర్జెన్సీలో సైతం పని చేసినటువంటి ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని అనడానికి అతిశయోక్తి కాదని ఆయన అన్నారు. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు పి. వి. రాము మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల తో పాటుగా సేవా గుణం నింపినటువంటి ఏబీవీపీ ఈరోజు జాతీయస్థాయిలో ఎంతో మంది నాయకులు ఈ దేశానికి అందించిందన్నారు. దేశానికి ఉపరాష్ట్రపతి అందించింది ఏబీవీపీ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరిగే శివకుమార్ , ఎస్ ఎఫ్ డి రాష్ట్ర కన్వీనర్ ఎమ్ సుబ్రహ్మణ్యం నగర కార్యదర్శి దుర్గారావు, అఖిల్, జితేంద్ర, బాలకాసి, రాజేష్, వసీం, హర్ష ,వరుణ్, తరుణ్, మురళి తదితరులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు మా సంపూర్ణ మద్దతు : ఈటల రాజేందర్



**హైదరాబాద్ : జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రావు వచ్చినా బ్రోకర్లకే పట్టం కడుతూ ఉద్యోగాలు అమ్ముకుంటారని చెప్పిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వం రాగానే రెండు లక్షల ఉద్యోగాల క్యాలెండర్ ప్రకటిస్తా అని చెప్పారను కానీ ఏం చేయలేదనీ,నిరుద్యోగుల్లో అలజడి నెలకొని ఉన్నదనీ రాజ్యసభ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు.చదువుకున్న వారంతా భగ్గుమంటున్నారు.యువత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించింది.ఒక ఉద్యోగానికి ఇంకో ఉద్యోగ పరీక్షకు మధ్య గ్యాప్ ఇవ్వండి అని అడుగుతుంటే వారిని తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో పెడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.మేము చచ్చిపోతున్న ఈ ప్రభుత్వం పట్టించుకో వడం లేదు.. మీరైనా మా రెస్క్యూకి రండి అని వందల మంది ఫోన్లు చేస్తున్నారన్నారు. ఆరు నెలల్లోనే భ్రమలు తొలగిపోయి ఈ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు నిద్రపోమని నిరుద్యోగులు శపథం చేస్తున్నారు. నిరుద్యోగులు చేస్తున్న పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని ఈటల రాజేందర్ ప్రకటించారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్,బస్తి దావకాన మరియు ప్రభుత్వ పాఠశాలల ను తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్,-మేయర్ శాంతి కోటేష్ గౌడ్,



**జవహర్ నగర్,జూలై, 09:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీ దావఖ నను,ప్రైమరీ హెల్త్ సెంటర్లను తనిఖీలు చేసిన కలెక్టర్ గౌతమ్,బస్తి దావఖానలో అందిస్తున్నటువంటి వైద్యాన్ని ప్రత్యేకంగా డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ లోని ప్రజల కోసం గర్భిణీ స్త్రీలు మరియు షుగర్ పేషెంట్ల గురించి ఆరా తీసి వారికి అందిస్తున్నటువంటి ఔషధాన్ని వారు ప్రత్యేకంగా పర్యవేక్షించారు.జవహర్ నగర్ లో పేద ప్రజలకు నిత్యం విద్య,వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పరిషత్ పాఠశాలలోని అందిస్తున్న వంటి డిజిటల్ తరగతులను మరియు విద్యార్థులు అనుసరిస్తున్న విద్యను ప్రత్యేకంగా విద్యార్థులతో సమీక్షించారు.అనంతరం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని గబ్బిలాల్ పేట లోని ప్రాథమిక పాఠశాల ఏర్పాటు కు మేయర్ శాంతి కోటేష్ గౌడ్ కలెక్టర్ విజ్ఞప్తి చేయడంతో తక్షణమే ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మార్వో మరియు డీఈవో లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అనంతరం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యలు కోరారు. ప్రత్యేకంగా మరొకసారి విజిట్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి మరియు ఎమ్మార్వో, ఆర్ ఐ,డీఈవో, ఎం ఈ ఓ,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, కార్పొరేటర్స్, స్థానికులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయండి

**-ఎమ్మెల్యే వెంకట్రావ్**



**గన్నవరం జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పంచాయతీరాజ్ విభాగంలోని పెండింగ్ పనులపై దృష్టిసారించాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి గన్నవరం నియోజకవర్గ పంచాయతీరాజ్ అధికారులతో అయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ నియిజకవర్గంలో ని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు ధ్వంసం అయ్యాయిని వాటికి తక్షణమే మరమ్మత్తులు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు సీసీ రోడ్లగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ సూచించారు. వర్షకాలం ప్రారంభం కావటంతో డ్రైనేజి వ్యవస్థను మెరుగుర్చాలన్నారు. పెండింగ్ పనులపై ఆరా తీశారు. ప్రాధాన్యతా పరంగా పనులు గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. బాపులపాడు మండలం రంగయ్య అప్పారావు పేట గ్రామానికి వెళ్లే రహదారి పునర్నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించాలని అధికారులకు వెంకట్రావ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం డి.ఈ పి. సురేష్, పి. ఐ. యూ డి.ఈ భవాని, ఏ.ఈ లు డి.జయరాజు, సి.హెచ్.దాసు తదితరులు పాల్గొన్నారు.

# "ఘనంగా ముగిసిన ఇన్లైన్ హాకీ క్రీడల పోటీలు"

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .**



**హైదరాబాద్ / ఎల్బీనగర్,జులై 9, (వార్తప్రభ):** ఎల్బీనగర్ పరిధిలో రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్లైన్ హాకీ క్రీడల డెవలప్మెంట్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడారు.రింకి గ్రౌండ్లో ఆడిన క్రీడాకారుడు ఇతర దేశాల్లో కూడా ఆడడానికి సెలెక్ట్ అవుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ గ్రౌండ్లో అన్ని సదుపాయాలు ఒక సంవత్సరంలో కల్పిస్తామన్నారు.8-30 సంవత్సరాల వయసున్న వారికి ఈ గ్రౌండ్ అందుబాటులో ఉంటుందని వివరిస్తూ.. నియోజకవర్గ పరిధిలో మరో ఐదు గ్రౌండ్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు .వరల్డ్ స్కేటింగ్ గేమ్స్ కు ఇండియా టీమ్ కు ఎంపికైన తెలంగాణ హాకీ స్కాటర్స్ టంగాటూరి నందిత,సీనియర్ విమెన్ కావ్య, గోల్ కీపర్ జూనియర్ గర్ల్స్ ఎస్ తేజస్విని,జూనియర్ గర్ల్స్ మోహిత్ ప్రణవ్,జూనియర్ బాయ్స్ కొండ శ్రీపత్ జూనియర్ బాయ్స్ సాయి చంద్ర గోలి,జూనియర్ బాయ్స్ సన్మానించడం జరిగింది.అనంతరం రోలర్ స్కైటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజగోపాల్ గారు,సెక్రటరీ రామకృష్ణ గారు,అర్జున అవార్డీ అనూప్,నేషనల్ కోచ్ సత్యం,వనస్థలిపురం రింక్ కోచ్ శ్రీనివాస్,ఇండియన్ టీమ్ కోచ్ నికోలని సన్మానించడం జరిగింది.

# అనుమతులు లేని సెల్లర్ భవన నిర్మాణాన్ని అడ్డుకోలేని అధికారులు

- అధికారుల అండతో సక్రమంగా జరుగుతున్న పనులా
- మొత్తము పూర్తయ్యేదాకా ఏమి సప్పుడు చేయరా
- ఇసుక కంకర రోడ్డు మీదనే వేయడంతో వాహనదారులకు ఇబ్బందులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం పట్టణం అభివృద్ధి చెందుతుంది అభివృద్ధిని సాకుగా చూపుతూ అక్రమ సెల్లర్ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు



పట్టించుకోకపోవడం వారికి అండగా నిలుస్తూ పనులు జోరుగా కొనసాగిన్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి బస్టాండ్ సెంటర్లో మెయిన్ రోడ్డు మీదనే అక్రమ సెల్లార్లతో నిర్మాణం జరుగుతుంది. ఈ విషయమై కొత్తగూడెం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులను కొందరు వివరణ అడగగా నాకు సెల్లార్ నిర్మాణం ఏమీ తెలవదని నేను పాల్వంచ ఇంచార్జిగా ప్రస్తుతం ఉన్నానని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు ఈ విషయంపై ఏ అధికారి కూడా సరియైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు బస్టాండు సెంటర్లో నిర్మిస్తున్న అక్రమ సెల్లర్ల నిర్మాణం ఉన్నత అధికారులకు సమాచారం అందించామని ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే వాటిని త్వరలోనే నిలుపుదల చేస్తామని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ గత వారంలో అన్నారు. మరి ఆదేశాలు ఎప్పుడూ మున్సిపల్ కార్యాలయానికి అందుతాయో తెల్వని పరిస్థితి. కట్టడాలు పూర్తయినాక వీరికి అందుతాయా అని పలువురు సందేహం వెలిబుచ్చుచున్నారు. నిత్యము బస్టాండు మెయిన్ రోడ్డులు రద్దీతో కిటకిటలాడుతుంటాయి. ఉన్న కొద్ది రోడ్డులోనే ఈ అక్రమ సెల్లర్ నిర్మాణదారులు కంకర ఇసుక రోడ్డు పక్కనే వేయడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారిపోయింది. ఆర్ అండ్ బి అధికారులైన రోడ్డు విషయంలో కల్పించుకుంటే బావుంటుంది.కొత్తగూడెం ప్రాంతంలో ఆర్థిక బలం అండబలం ఉంటే ఎలాంటి అక్రమ కట్టడాలైన కట్టవచ్చు అని ఇక్కడ జరుగుతున్న పరిణామాలను చూస్తే తెలిసిపోతుంది వీరికి అడ్డుపడేవారు ఎవరు లేకపోవడం ఎవరైతే మాకేంటి మమ్మల్ని ఆపేది ఎవరు అన్న రీతిలో ప్రవర్తిస్తున్నారు. అధికారులకు తెలియకుండానే వారి అండదండలు లేకుండానే ఇంత తతంగం జరుగుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఒక భవన నిర్మాణం జరగాలంటే ముందుగా కట్టడాలు చేసే భూమి విస్తరణము వివరాలు మొత్తం మున్సిపల్ ఆఫీసులోని టౌన్ ప్లానింగ్ ఆఫీస్ వరకు సమాచారం చేరవేస్తారు అంటే కథ అక్కడనుండి మొదలవుతుంది. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ దగ్గరికి వచ్చినప్పుడే ఇలాంటి అక్రమ కట్టడాలను తిరస్కరిస్తే ఈ విధంగా కొత్తగూడెంలో విచ్చలవిడిగా అక్రమంగా బహులంతస్తులు వెలుస్తాయా. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఇది నా పని నేనే చేయాలి అన్న ఆలోచన లేకపోవడం బాధాకరం. నెల నెల ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నాను అనే ఒకసారైనా ఆలోచన రాకపోవడం బాధాకరం. మళ్ళీ ఆ అక్రమ కట్టడాలు కడుతున్నారా లేదా అన్నది పట్టించుకోరా ముందే ఇలాంటి అక్రమ కట్టడాలు కట్టే ముందు పనిని ఆపిచేసి అధికారం వారికి ఉంటుంది కానీ ఇంత పెద్ద బిల్డింగు ఒకే రోజున కట్టుబడి చేయరు ఒకరోజు కాకపోయినా బిల్డింగ్ ఇంకొక రోజైనా ఆప్ చేయించి కఠిన చర్యలు తీసుకుంటే ఇన్ని అక్రమ కట్టడాలు నిలుస్తాయా ఇప్పుడు ఈ గత కాలంలో ఉన్న బహుళ అంతస్తుల బిల్డింగులకు కనీసం గాలి వెలుతురు ఏదైనా ఆపద జరిగినప్పుడు అంబులెన్స్ కానీ ఫైర్ ఇంజన్ బిల్డింగ్ పరిసరాలకు వెళ్లే పరిస్థితి కూడా ఉండదు. కానీ ఇలాంటి వాటిని కూడా మున్సిపల్ అధికారులు పట్టించుకోరు అంటే దీనిని బట్టి అర్థమవుతుంది అధికారులు అక్రమ కట్టడాలు కట్టేవారు వీరికి బడా బాబులు వారికి గట్టిగానే మూల్యం సమర్పించుకుంటున్నారని అందుకే అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని చర్చించుకుంటున్న ప్రజలు.అధికారులు వారిపైన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కేసు నమోదు చేయవచ్చు కానీ ఎవరిపై కేసు నమోదు చేయరు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా అక్రమ కట్టడాలను కడుతున్న ఆపే ప్రయత్నం చేయరు. ఇప్పటికైనా కొత్తగూడెం లో జరుగుతున్న అక్రమ కట్టడాలను అరికట్టి వారిపై కేసులు నమోదు చేయవలసిందిగా నిర్మాణాలు మొత్తం పూర్తి అయ్యే దాకా అధికారులు చూసి చూడనట్టు ఉండడం కాకుండా అక్రమ కట్టడాలు తుది దశలో ఉన్నప్పుడే వారిపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులు దీనిపైన కఠిన నిర్ణయం తీసుకొని అక్రమ కట్టడాలు కట్టే వారిపై చర్యలు తీసుకొని వాటిని కూల్చివేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ కి ఆషాడం సారె సమర్పించిన పలు మహిళా భక్త బృందాలు




**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై మంగళవారం ఆషాడ మాసం సంధర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటలో భాగముగా మంగళవారం విజయవాడ నుండి అపరాజిత సేవ భజన మండలి బృందం -200 మంది, విజయవాడ నుండి కే రామారావు బృందం 100 మంది, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందముల వారు కలిపి మొత్తం 786 మంది పైగా బృంద సభ్యులతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించడానికి వచ్చారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయడం జరిగినది.అనంతరం మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహింపజేసి, అందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది.



# కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడే దిశగా చర్యలు

## తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కే.వి సత్యవతి



**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ప్రాజెక్ట్స్ కె. వి.సత్యవతి మంగళవారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బెంజ్ సర్కిల్ దగ్గర నుండి కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ వరకు జరుగుతున్న గ్రీనరీ పనులను పరిశీలించారు. బెంజ్ సర్కిల్ నుండి రామవరపాడు వెళ్ళు నేషనల్ హైవే ఇరువైపులా జరుగుతున్న గ్రీనరీ పనులను పరిశీలించి, మిగిలి ఉన్న ఫెన్సింగ్ పనులను త్వరగా పూర్తి చేయమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు, కాలుష్యాన్ని తగ్గించే విధంగా గ్రీనరీ నిర్వహణ కూడా చర్యలు తీసుకోవాలని ఓ %డ%ఎం సూపర్వైజర్ తగిన చర్యలు తీసుకునేలా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసేస్తూ పచ్చదనాన్ని అందంగా పర్యావరణాన్ని పెంపొందించే విధంగా ఉండాలని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఇటువంటి చర్యలు తీసుకోవడం వల్ల కాలుష్యం లోని పీఎం లెవెల్స్ 10కి మించకుండా ఉంటాయని ఆరోగ్యమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా కాలుష్య రహితమైన పర్యావరణాన్ని కల్పించాలని అన్నారు. తదుపరి మూడో డివిజన్లో రోడ్ మార్జిన్లలో పేరుకుపోయిన వ్యర్థాలను గమనించి ఆ డివిజన్లో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సానిటరీ సెక్రటరీలకు తక్షణమే ఆ వ్యర్థాలను తొలగించాలని, డ్రైన్ ల చుట్టూ పెరిగిపోయి ఉన్న కలుపు మొక్కలను వెంటనే తొలగించాలని, డ్రైనేజ్ లో నీరు ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు ఉన్న వెంటనే తొలగించాలని ఆదేశాలిచ్చారు ఆదేశాలిచ్చారు.తదుపరి నాల్గవ డివిజన్ సందర్శించి పరిశీలించారు. అక్కడ ఒక హెూటల్ కిచెన్ వ్యర్థాలను సైడ్ డ్రైన్ లో కలపడం గమనించి, ఆ వ్యర్థాల వల్ల సైడ్ డ్రైన్ లు పూడుకు పోవటమే కాకుండా డ్రైనేజ్ ప్రవాహానికి ఆటంకం కలిగే విధంగా ఉన్నాయని, తక్షణమే ఆ హెూటల్ పై ఫైన్ వేటమే కాకుండా అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ 3, సానిటరీ ఇన్స్పెక్టర్ను హెూటల్ మేనేజ్మెంట్ తో మాట్లాడి హెూటల్లోని కిచెన్ వ్యర్థాలకు ఒక ఇంటర్నల్ ఛాంబర్ చేసుకొని సైడ్ డ్రైన్ లో కలపకుండా ఉండటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా ఇంజనీరింగ్ మరియు ప్రజా ఆరోగ్య సిబ్బందిను నేషనల్ హైవే కింద నుండి వెళ్లే కలవర్ట్ లలో ఉన్న పూడికలను తీసి తరచుగా శుభ్రపరిచి వర్షపు నీరు నేషనల్ హైవే పైన నిలవకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని దానికి తగ్గట్టు సర్వీస్ రోడ్ లో ఉన్న డ్రైనలలో ఎప్పటికప్పుడు పూడికలు తీస్తూ వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా రోడ్డుపైన నిలవకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# విజయవాడ నగరపాలక సంస్థలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సమావేశం

## ఎస్ ఎఫ్ సి బెంచ్ మార్కులను రీచ్ అయిన విజయవాడ నగర పాలక సంస్థ




**విజయవాడ పశ్చిమ జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థలో 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సమావేశం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంగళవారం ఉదయం జరిగింది. అయిదవ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ వివిధ శాఖాధిపతుల సమక్షంలో జరిగిన ఈ సుదీర్ఘ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక స్థితిని సమీక్షించి, మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన పలు చర్యలపై చర్చించారు. టాక్స్ రెవెన్యూ, నాన్ టాక్స్ రెవెన్యూ, ఆసైన్డ్ టాక్స్, రాష్ట్ర మరియు సెంట్రల్ గవర్నమెంట్ గ్రాంట్స్, ఎయిర్ క్వాలిటీ, వాటర్ క్వాలిటీ, సానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, బేసిక్ నీడ్స్ లాంటి తదితర అంశాలపై వివిధ శాఖాధిపతులతో వివరంగా చర్చించారు. ప్రతి విషయంలో విజయవాడ నగరపాలక సంస్థ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ బెంచ్ మార్కులను అందుకున్నందుకు ప్రశంసించడమే కాకుండా విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ అయినా ఆర్ ఆర్ ఆర్( రెడ్యూస్ రియూస్ రీసైకిల్) విజ్ఞాన కేంద్రం-సాధారణ డంపింగ్ యార్డు అసాధారణమైన ఎక్స్పీరియన్స్ థియేటర్ గా మార్చి వ్యర్థ పదార్థాల నిర్వహణ గురించి ప్రజలకు విద్యార్థులకు తెలిసేటట్టు అవగాహన కల్పించే విధంగా చేపట్టిన రెడ్యూస్ రీ యూస్ రీసైకిల్ విజ్ఞాన కేంద్రాన్ని మెచ్చుకున్నారు.ఇంకా విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక స్థితిగతులను పెంచే విధంగా చేపట్టాల్సిన చర్యలు గురించి సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ ఎస్ రత్నకుమారి, మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ కె.వి.రమణారెడ్డి , స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ ఎం ప్రసాదరావు, ప్రొఫెసర్ ఎం వి ఎన్ పద్మారావు, కే కృపారావు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.వి సత్యవతి, అదనపు కమిషనర్ జనరల్ డాక్టర్ ఏ మహేష్, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, శివరామకృష్ణ, సూపరిండెంట్ ఇంజనీర్లు నరసింహమూర్తి, రామ్మోహన్రావు, అకౌంట్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు .

# అత్తమామల వేధింపులపై ఫిర్యాదు

- అడిగినఅదనపు కట్నం తేలేదని కక్షసాధింపు
- భర్త పిల్లలకు రక్షణ కల్పించాలని వేడుకోలు

**ఏలూరు :జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాము అడిగిన కట్నం తేలే దని కక్షతో భర్త పిల్లలతో ఉన్న తమ కుటుంబాన్ని అత్తమామలు ఆడపడుచు వేధింపులకు గురి చేస్తున్నారంటూ వివాహిత మహిళ జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె









ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ప్రకారం కందుల మోహన కు, మోహనరామ్ తో 2009 నవంబర్లో వివాహం జరిగింది. అప్పటినుండి గత 14 సంవత్సరాలుగా ఏలూరులోని బృందావన్ పార్క్ సమీపంలో శ్రీరాంనగర్ కాలనీ, ఇంటి నెంబర్ 24బి-19-52 లో కందుల మోహన తన భర్త మోహన్ రామ్ తమ ఇద్దరి పిల్లలతో కలిపి నివాసం ఉంటుంది. వివాహ సమయంలో హిందూ వివాహ ఆచారాలు ప్రకారం వారి అత్తమామలు అడిగిన ఐదు లక్షల కట్నం ఇచ్చి లాంఛనాలతో పెళ్లి జరిగింది. గత కొంతకాలంగా అత్తమామలు ఆడపడుచు స్వాతిశ్రీ ,ఆమె భర్త భీమ్సింగ్ సురేష్ ,లు తమ భర్త అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని తమ తల్లిదండ్రుల నుండి 10 లక్షలు కట్నం తీసుకురావాలని డిమాండ్ చేయడంతో పాటు, వివిధ రకాలుగా తమను చిత్రహింసలకు గురి చేస్తున్నారని వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. తమ పిల్లలు గోకుల శ్రీరామ్ (13 సం.) కందుల దుతిశ్రీ (9సం) కుటుంబం నివసించేందుకుగాను సెటిల్మెంట్ డీడ్ ద్వారా సంక్రమించిన 62 చదరపు అడుగుల విస్తీర్ణంభూమి అత్తమామలు తమకు రాసిచ్చారని ఏలూరులోని పత్తేబాద్ కు చెందిన డోర్ నెంబరు 24బి-19-52 కలిగి ఉన్న టీఎస్ నెంబర్ 139/203 ఫ్లాట్ నెంబర్ 23లో 2020-21 సంవత్సరంలో 15 లక్షల ఖర్చుతో మొదటి అంతస్తు భవనాన్నితనభర్త నిర్మించారని, తమ ఫ్లాట్లోని ఒక అంతస్తు చేరుకునేందుకు గ్రౌండ్ ఫ్లోర్ కు మెట్ల ద్వారా వెళ్లాల్సి ఉంటుందని అయితే మెట్ల ప్రవేశ ద్వారం వద్ద ఒక ఇనుప గేటు ఉందని పేర్కొన్నారు.. ఒకటో అంతస్థులో తమకు హాల్, బెడ్ రూమ్, వంటగది ఉందని పేర్కొన్నారు. తమ అత్తమామలు డిమాండ్ చేసిన అదనపు కట్నం తేలేదని తమపై కక్ష పెంచుకుని తనను బెదిరిస్తూ వేధిస్తున్నారని పేర్కొన్నారు. అత్తమామలకు తోడు తమ , ఆడపడుచు, భర్త బిల్డింగ్ మొత్తాన్ని కాజేయాలనే ఉద్దేశంతో తన పైన తన భర్త పైన కక్షపెంచుకున్నారని, తమ నివాసం ఉండే బిల్డింగ్ పైకి వెళ్లేందుకు వీల్లేకుండా కిందనున్న ఐరన్ గేట్ లోపల నుండి తాళం వేశారని పేర్కొన్నారు. మేము నిర్మించుకున్న భవనంలో నివసించకుండా ఉండాలనే దురుద్దేశంతో నీటి కుళాయి కనెక్షన్ ను కూడా తొలగించి తమను వేధిస్తున్నారని పేర్కొన్నారు. తమ వివాదాన్ని స్థానిక పెద్దల ముందు ఉంచినప్పటికీ వారి సలహాలు సైతం పట్టించుకోవడంలేదని తమ భవనంలోనీ మొదటి అంతస్తుకు వెళ్లి మెట్ల ప్రవేశం గేటు తాళం వేయడంతో తమ ఇంటిలోకి వెళ్లే అవకాశం లేకుండా పోయిందని, తాము ఇంటిలోనికి వెళ్ళుటకు సమీప భవనం వారి సహాయంతో వారి భవనం నుండి మా భవనం పైకి దూకి అతి కష్టం మీద చేరుకుంటున్నామనితెలిపారు. వీరివల్ల మా ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందన్నారు. తాము నిర్మించుకున్న ఇంటిలోకి వెళ్లకుండా గేటుకు వేసిన తాళాలను తొలగించి, మాకు నీటి సరఫరాను అందించాలని, తమ భర్త పిల్లలతో మేము నిర్మించుకున్న ఇంటిలో జీవించేందుకు మాకు తగిన రక్షణ కల్పించాలని న్యాయం చేయాలని తమను వేధింపులకు గురిచేస్తున్న అత్తమామలు, ఆడపడుచు, ఆమె భర్తపై చర్యలు తీసుకోవాలని కందుల మోహన పేర్కొన్నారు

# భర్త ను పథకం ప్రకారం హత్య చేసిన భార్య!!!

**మచిలీపట్నం జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం



బంటుమిల్లి మండలం నారాయణపురం పెద్దపట్నం వెళ్లే తారు రోడ్డు పక్కన ఉల్లిపాయల వ్యాపారి చంద్రబోస్(42) అనే వ్యక్తిని అతి దారుణంగా విచక్షణ రహితంగా ఐరన్ కొట్టంతో గాలి పంపుతో తలపై ముఖంపై బలంగా కొట్టి హత్య చేశారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మృతుడు భార్య శిరీష కు ప్రియుడు పరశు రామయ్యతో కొంతకాలంగా అక్రమ సంబంధం ఉంది. భర్త అడ్డు తొలగించుకోవడానికి ప్రియుడితో కలిసి పథకం ప్రకారం హేమంత్ కుమార్ ,కోడిగుడ్ల మౌళి తో కలిసి హత్య చేశారు.నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్, బంటుమిల్లి, గూడూరు, పెడన, కృత్తివెన్ను ,ఎస్ఐలను సిబ్బందినీ అడిషనల్ ఎస్పీ గోకుల వెంకటేశ్వరరావు అభినందించి రివార్డ్ ప్రకటించారు.

# ఒంటరి మహిళలకు నెలవారి సరుకులు అందజేసిన శ్రీ ముత్యాలమ్మ సంక్షేమ సంఘం



**విజయవాడ, జులై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:స్థానిక శ్రీ ముత్యాలమ్మ సంక్షేమ సంఘం తరపున వృద్ధురాలైన ఒంటరి మహిళకు నెలవారీ సరుకులు అంద చేశారు. ఈ కార్యక్రమంలోముత్యాలమ్మ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాస్,అద్యక్షులు రాచమళ్ళ పర్వతాలు,కార్యదర్శి వెలుగు వీర భద్రయ్య, ఉపాధ్యక్షులు సూడిద లింగన్న,జాయింట్ సెక్రటరీ లోడంగి రమేష్ ,న్యాయ సలహాదారు రాచ మళ్ళ ఆంజనేయులు, జాల దేవయ్యకునుకుంట్ల లింగ సాయి తెలిపారు

# ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి




**ఇబ్రహీంపట్నం జూలై 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** కాచవరం మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటారు.మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా ప్రోత్సాహంతో పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలలో పచ్చదనం పెంపొందించేందుకు విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఇర్ఫాన్ పాషా తెలిపారు. పచ్చదనం మాత్రమే కాకుండా మొక్కతో ఔషధాయాలు తయారు చేయవచ్చని, మానవాళి మనుగడకు మొక్కలు అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ నూర్జహాన్ బేగం, ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లేశ్వరి,మూలపాడు కాంప్లెక్స్ సిఆర్పి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ స్వాతి, మహిళా పోలీస్ సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు అప్రమత్తతో ప్రమాదాల నివారణ

## సబ్ కలెక్టర్ సిహెచ్ భవాని శంకర్

## పవిత్ర సంగమం వద్ద ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్



**ఇబ్రహీంపట్నం జూలై 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** ముందస్తు అప్రమత్తతో ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు జిల్లా సబ్ కలెక్టర్ సిహెచ్ భవాని శంకర్. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద ప్రమాదాలు జరిగినప్పుడు, వరదలు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఎలా ఉండాలో, ఎలా స్పందించాలో ఎన్డీఆర్ఎఫ్ మాక్ డ్రిల్ నిర్వహించారు. నివాసాలకు వరదలు వచ్చినప్పుడు, వరదలో వ్యక్తులు చిక్కుకున్నప్పుడు, ఆకస్మికంగా ప్రవాహంలో నీట మునిగిగినప్పుడు వెంటనే స్పందించి ప్రాణాలు కాపాడే విధంగా ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించడం వల్ల ప్రాణ నష్టాన్ని అరికట్టవచ్చని, ముంపు సమయాలలో ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని, వారిని ముందుగా అప్రమత్తం చేసేందుకే మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో రాజు పాల్గొన్నారు.

# శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టుకి విరాళం



**మురమళ్ళ,జూలై 9 (వార్తాప్రభ) :** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్టుకి భక్తుడు బుధవారం విరాళం అందించారు. ముమ్మిడివరంకు చెందిన శ్రీ నలమాటి ఏడుకొండలు, వీర లక్ష్మీ దంపతులు రూ.10 వేలు ఆలయ పర్యవేక్షణ అధి.కారి బి. వీరభద్రరావుకు అందజేశారు. ఈసందర్భంగా దాతను కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టుకి 80 జి వర్తింపు ఉన్నందున విరివిగా విరాళాలు అందించాలని ఏదేని గుర్తింపు కార్డు చూపించి అన్నదాన విరాళంలో పాల్గొనాలని అధికారులు సూచించారు. తొలుత వీరికి అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శనం అందించి అనంతరం ఆలయ మర్యాదలతో శేష వస్త్రం, స్వామి వారి చిత్ర పటం,ప్రసాదం అందజేసి సత్కరించారు.నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టు ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూ ఉంటారు. స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కు బడులు,అలాగే నిత్యాన్నదాన విరాళాలు,పరోక్ష సేవలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారిక వెబ్సైట్ www.sriveereswaraswamytemple.com , aptemple.ap.gov.in ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం గోడపత్రిక ను ఆవిష్కరించిన డిఎం అండ్ హెచ్ ఓ గీతాభాయి



**మచిలీపట్నం,జూలై 9 (వార్తాప్రభ) :** ప్రపంచ జనాభా దినోత్సవం జూలై 11వ తేదీ 1987న జనాభా ఐదు బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పాలకమండలి ప్రతి సంవత్సరం నిర్వహించడానికి నిర్ణయించడమైనది. దీనిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకమైన నినాదంతో ప్రజలలో జనాభా పెరుగుదల తో ముడిపడి ఉన్న ఆరోగ్యం ఆర్థికం పునరుత్పత్తి పర్యావరణం మొదలైన వాటి పై కలిగే ప్రతికూల అంశాలను చర్చించుటకు అవగాహన కల్పించుటకు జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవం నకు సంబంధించిన బ్యానర్ గోడ ప్రతులను మంగళవారం ఆవిష్కరించినారు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ ఏ వెంకట్రావు డి టి సి ఓ డాక్టర్ దేవసాగర్ జాయింట్ డైరెక్టర్ ఎన్ ఎల్ ఈ పి డాక్టర్ శ్రీలేఖ కంట్రీ కోఆర్డినేటర్ ఫర్ లెప్రసి పాల్గొన్నారు. ఈ సంవత్సరం తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం అనే నినాదమును ప్రతిపాదించి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రభుత్వం వారు నిర్ణయించినారు .ఈ కార్యక్రమం జూన్ 27 నుండి జూలై 24 వరకు నెలరోజుల పాటు రెండు పక్షోత్సవాలుగా విభజింపబడి నిర్వహించటం జరుగుతుంది. మొదటి పక్షోత్సవంలో కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన రెండవ పక్షోత్సవము లో కుటుంబ నియంత్రణ సేవలను అందించుట జరుగుతుంది .ఈ నెల రోజులపాటు క్షేత్ర స్థాయి లో ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. దీనితోపాటు కుటుంబ నియంత్రణ కార్యక్రమములో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మరియు పాటించిన దంపతులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రమును అందించడం జరుగుతుంది. ప్రజలకు ఈ సందర్భంగా అధిక జనాభా వలన కలిగే అటవీ నిర్మూలన నిరుద్యోగం వలసలు వనరుల కొరత పేదరికము పాండమిక్స్ మరియు ఎప్పుడేమిక్స్ వాతావరణ మార్పులు మొదలైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించుట జరుగునని జిల్లా ఆరోగ్య మరియు విస్తరణ అధికారి బి. శివ శాంబి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్యా బోధకుడు బి. రాజేంద్ర కుమార్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు మరియు ఎల్సిడిసి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్య్ నుండి కోలుకున్న బాలునికి పోలీస్ ఫర్ చైల్డ్ వారి ఆర్థిక సహాయం



**విజయవాడ, జూలై 9 (వార్తాప్రభ) :** బ్రెయిన్ మలేరియాకు చికిత్స పొంది కోలుకున్న బాలుని కుటుంబానికి శ్రీ ముత్యాలమ్మ సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు "పోలీస్ ఫర్ చైల్డ్" వారు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఫర్ చైల్డ్ ప్రతినిధి జాల దేవయ్య , ముత్యాలమ్మ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్,అధ్యక్షులు రాచమళ్ళ పర్వతాలు,కార్యదర్శి వెలుగు వీర భద్రయ్య ,కోశాధికారి కునుకుంట్ల చంద్ర రావు,ఉపాధ్యక్షులు: సూడిద లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట అవగాహన సమావేశం



**విస్సన్నపేట,జూలై 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఉభయ కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ అధ్యక్షులు వి రాంబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర శ్రమతో అహర్నిశలు పోరాడుతామని సమాచార హక్కు చట్ట ప్రజారక్షణభేరిని ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏ సర్వేశ్వరరావు ,ఉపాధ్యక్షులు ఎన్ సూరిబాబు, ఏ కొండూరు మండల యూత్ వింగ్ అధ్యక్షులు కే రాంబాబు, రావణబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పందులు పట్టివేత



**విస్సన్నపేట,జూలై 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో అనారోగ్యాలకు వారధిగా ప్రజలను పట్టిపీడిస్తున్న పందులను గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి ఆదేశాలతో పట్టించుతున్నట్లు ఈవో హరికృష్ణ మీడియాకు తెలిపారు. ఆరోగ్య విసన్నపేట గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్న ఈ తరుణంలో వర్షాకాల సమయాలలో పందుల యజమానులు విచ్చలవిడిగా గ్రామంలో సంచరించేందుకు ప్రయత్నించటం హెచ్చరించిన పట్టించుకోకపోవడంతో పందులు పట్టివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన చెప్పారు.

# బాధలు వింటూ మామ్మతో మమేకమైన ఎన్ ఆర్ ఐ గిరి



**విస్సన్నపేట,జూలై 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వేమిరెడ్డిపల్లి గ్రామంలో గొడుగు నరసమ్మ వృద్ధాప్యంలో నిలువు నీడ లేక దుర్భరపరిస్థితిలో ఉండటంతో ఆ దృశ్యం చూసి చల్లించిన ఎన్ ఆర్ ఐ గిరి స్పందించడం జరిగింది. మరిన్ని వివరాలలోకి వెళితే టిడిపి జాతీయ అధ్యక్షుడు నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో జులై 1వ తేదీన సూర్యోదయానికి ముందే 7000 రూపాయలు పింఛన్ పంపిణీ చేస్తున్న సమయంలో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉన్న వృద్ధ మహిళలను చూసిన గిరి నీ ఇల్లేది మామ్మ అని అడగక సగం తాటి ఆకులు ఉన్న పాక చూపడంతో హృదయ విదారకమైన గుండెతో ద్రవించిన ఆయన మామ్మ తో మమేకమై కొన్ని నిమిషాలు అలా కూర్చుండిపోయారు. అనంతరం తేరుకుని రేకుల షెడ్డు వేసేందుకు హామీ ఇచ్చి మెటీరియల్ అందించి షెడ్డు నిర్మాణానికి స్వీకారం చుట్టారు. పరిసర ప్రాంత వాసులు ఆయన దాన గుణానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు

# టిడిపి చే దాడులకు గురి అవ్వుతున్న వై.సి.పి.శ్రేణులకు అండగా ఉందాం : మాజీ సీఎం జగన్

- ముఖ్యమంత్రి జగన్ ని వై.సి.పి.కలిసిన వైసిపి బీసీ నేత బొట్లా రామారావు



**తాడేపల్లి,జూలై 9 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి మరియు వైఎస్సార్సీపీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మంగళవారం ఉదయం 11 గం. లకు ఆయన నివాసం లో వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇంచార్జి బొట్లా రామారావు కలిశారు.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకుల పై అధికార తెలుగుదేశం వారు చేస్తున్న భౌతిక దాడులు గురించి మరియు పోలీస్ లను ఉపయోగించి అక్రమ కేసులు బనాయించడం, వైఎస్సార్సీపీ నాయకుల ఆస్తులను కోర్ట్ ఉత్తర్వులను ధిక్కరించి పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ అధికారులతో జేసీబి ల తో ధ్వంసం చేస్తున్న విషయం ను వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి బొట్లా తెలియజేసారు. ఈ సందర్భంగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించి తెలుగుదేశం వారి అక్రమ కేసులను, దౌర్జన్యాలను ఎదుర్కోవడానికి పార్టీ తరపున సీనియర్ న్యాయవాదులను అందుబాటులో ఉంచామని, వెంటనే వారిని కలిసి దురాగతాలను వివరించి, అక్రమ కేసులను ఎదుర్కొందామన్నారు. మితిమీరి వ్యవహరిస్తున్న పసుపుచొక్కాల అధికారులకు న్యాయస్థానాలు ద్వారా గుణపాఠం చెప్పుదామన్నారు. త్వరలోనే తెలుగుదేశం వారి విధ్వంసం లో ఆస్తులు నష్టపోయిన, మరణించిన, గాయపడిన, కుటుంబాలను పరామర్శించే కార్యక్రమం చేస్తామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి అండదండగా ఉంటుందన్నారు.

# త్వరలో నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్షకు వచ్చే అవకాశం..

- గ్రామాల వారి నివేదికలు సిద్ధం చేయండి
- మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,జూలై 9 (వార్తాప్రభ) :** పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుంగల సుమతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర నిధులు సాధించి గ్రామాల్లో త్రాగునీరు, రహదారుల సమస్యలు ప్రణాళికతో పరిష్కారం చేసేందుకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో జల జీవన్ మిషన్ పనులు అస్థవ్యస్తంగా జరిగాయని ఫలితంగా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తగ్గకపోగా మరింతగా పెరిగాయన్నారు. ప్రతి గ్రామ పరిధిలోని సమస్యలు నివేదిక రూపంలో అందిస్తే పవన్ కళ్యాణ్ సహకారంతో నిధులు సాధిస్తామన్నారు. త్వరలో అవనిగడ్డ నియోజకవర్గానికి పవన్ కళ్యాణ్ సమీక్షకు వచ్చే అవకాశం ఉందని, అధికారులు, సర్పంచులు అందుకు అనుగుణంగా నివేదికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టితత్వం సమన్వయంతో పని చేసి ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులతో డ్రైనేజీల సమస్య, తాగునీటి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు. ముందుగా అవనిగడ్డ నియోజకవర్గం నుంచి నాలుగోసారి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాదును ఎంపీపీ తుంగల సుమతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ మరియాదేవి, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీలు దిడ్ల కిరణ్, పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

- నెరవేరనున్న పేదల సొంత ఇంటి కల.
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు



**మచిలీపట్నం,జూలై 9 (వార్తాప్రభ) :** నిన్నటినుండి రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ అమల్లోకి వచ్చిన సందర్భంగా సామాన్యులకు భారీ ఊరట లభించిందని భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేసారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు ( బుల్లయ్య ) ఈరోజు మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు .ఈ సందర్భంగా అయనఈ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కోటిగా అధికారంలోకి వచ్చిన నెలలోపే నెరవేరుస్తున్నారని అన్నారు .ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెం.43 విడుదల చేయడం బడుగు బహీన వర్గాల అభ్యున్నతికి ,రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని అన్నారు.నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచల్లన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు .ఇసుక మాఫియా తో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కోట్లు కొల్లగొట్టారని అన్నారు .గత ప్రభుత్వంలో ఒక్క ఇసుక కుంభకోణంలోనే 50 వేల కోట్లకు పైగా దోచుకొన్నారని అన్నారు .గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారు.గత ప్రభుత్వంలో సామాన్యులు ఇల్లు కొట్టుకోవడానికి సుమారు 5 లక్షలు అయితే అందులో దాదాపు 3 లక్షలు ఇసుక కొనడానికే ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు .అక్రమ ఇసుక తవ్వకాలను నిరోదిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతీ ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారన్నారు .దీనిపై నిరంతరం విజిలెన్సు పర్యవేక్షణ ఉంటుందన్నారు .జిల్లాల స్థాయిగా ఇసుక కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ ,ఆర్డివో ,మైనింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పారదర్శకంగా పేదలకు అందిచడం కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీక్ష దక్షత, దూర దృష్టికి నిదర్శనం పట్టిసీమ అని ,నేడు పట్టిసీమ ద్వారా అందే గోదావరి జలాలే కృష్ణా డెల్టాకు త్రాగు సాగునీరుగా అందుతున్నాయన్నారు. ప్రతి ఏటా వృధా అవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునే పోలవరం ప్రాజెక్టు నాలుగైదు సంవత్సరాలు ఆలస్యం అవుతుందనే దూర దృష్టితోనే చంద్రబాబు పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను నిర్మాణం చేశారన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో పట్టిసీమను నిర్లక్ష్యం చేశారని అన్నారు .ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మెన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ,జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ ,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హాసిమ్ బేగ్ ,జిల్లా అధికార ప్రతినిధి లంకె శేషగిరి ,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మాదివాడ నరసింహ రావు ,టౌన్ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా ,కార్పొరేటర్ దేవరపల్లి అనిత , జిల్లా అధికార ప్రతినిధి తలారి సోమశేఖర్ ,జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణి కుమార్ ,పామర్తి నరేష్ ,దాస్ ,మాజీ గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ అబ్దుల్ అజీమ్ గారు తదితర ముఖ్య నాయకులూ పాల్గొన్నారు .

# వైఎస్సార్ పార్టీ కార్యాలయం ఫర్నిచర్ ధ్వంసం



**కంకిపాడు,జూలై 9 (వార్తాప్రభ) :** కంకిపాడు గ్రామానికి చెందిన ఓ యువకుడు మంగళవారం సాయంత్రం మద్యం మత్తులో బస్టాండ్ సమీపంలో హల్చల్ సృష్టించాడు. ప్రయాణీకులను, వాహనచోదకులను భయభ్రాంతులకు గురిచేశాడు. స్థానిక మూడు సింహాల సెంటర్లో ఉన్న వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో ఎవరూ లేని సమయంలో కార్యాలయంలోనికి వెళ్లి ఫర్నిచర్ను తీసుకొని రోడ్డుపై పూర్తిగా ధ్వంసం చేయడమే కాకుండా అడ్డువచ్చిన వారిని భయ భ్రాంతులకు గురిచేశారు. స్థానికులు వైఎస్సార్ సీపీ మండల జేసీయస్ చైర్మన్, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవికి సమాచారం తెలియజేయడంతో ఆయన హుటాహుటిగా కార్యాలయానికి చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానిక నాయకులు కార్యాలయానికి చేరుకొని సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ మూడు సింహాల సెంటర్లో ఏర్పాటు చేసి కార్యాలయానికి పార్టీలకు అతీతంగా ముఖ్యంగా వృద్దులు కార్యాలయంలో సేదతీరేవారని, వారి సమస్యలు ఎప్పటికప్పుడు చెప్పుకోవడానికి కార్యాలయానికి వచ్చేవారన్నారు. ఇలాంటి కార్యాలయాన్ని కొందరి వ్యక్తుల ప్రోద్భలంతో దుండగుడు కార్యాలయం ధ్వంసం చేశాడని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా దుండగుడు, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను ఆయన కోరారు. అదే విధంగా సమాచారం తెలుసుకున్న పోలీసులు వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని పరిశీలించి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సీ యస్ ఐ ఆస్తులు కాపాడాలి

- విద్యానగరంలో ఆందోళన కు దిగిన సి యస్ ఐ సంఘం సభ్యులు పాస్టర్స్





**జి.కొండూరు,జూలై 9 (వార్తాప్రభ) :** మండలంలోని పినపాక గ్రామ శివారు విద్యానగరంలో సీఎస్ఐ ఆస్తులను కాపాడాలని ఆ సంఘం సభ్యులు పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.విద్యానగ రంలోని సిఎస్ఐ చర్చి ప్రాంగణంలో మంగళవారం క్రైస్తవ మత పెద్దలు, సంఘం పాస్టర్లు, సంఘస్తులు ఆందోళన చేపట్టారు. సి ఎస్ ఐ కి చెందిన సుమారు 62.88 ఎకరాల భూమిని అక్రమంగా అన్యాక్రాంతం చేయబోతు న్నారని కోగంటి సత్యం అనే వ్యక్తిపై ఆరోపణలు చేశారు.సెక్షన్ 145 అమల్లో ఉన్నా న్యాయస్థానం తీర్పును ధిక్కరించి కోగంటి సత్యం అతని అనుచరులు కబ్జాకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. పలువురు సిఎస్ఐ సంఘ కాపరులు, భూ వ్యవహారాల పరిరక్షణ కమిటీ కార్యదర్శి సుధీర్ దత్, సహాయ కార్యదర్శి జి ఇమ్మానుయేల్, ఎమ్.ఆర్.జె.జె.ప్రకాష్, కో-ఆర్డినేటర్ సభ్యులు కె.ప్రభాకర్, పండు జగదీష్, కామా దేవరాజు, చిన్నం భాస్కరరావు లు సిఎస్ఐ ఆస్తులను కాపాడుకునేం దుకు సర్వశక్తుల పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన పలువురు క్రైస్తవ సంఘాల గురువులు, నాయకులు,వందలాదిగా క్రైస్తవ విశ్వాసులు,అధ్యక్షఖండ కార్యాలయ సిబ్బంది యావత్తు దీక్ష కు సంఘీభావాన్ని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజ ప్రగతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సువర్ణ




**పెడన,జూలై 9 (వార్తాప్రభ) :** మహిళలు అని రంగాల్లో రాణిస్తేనే సమాజం ప్రగతి వైపు పరుగులు తీస్తుందని శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సుహాసిని అన్నారు. మహిళల రక్షణ వారి హక్కులు అనే అంశం పై ప్రభుత్వం మిషన్ శక్తి అనే పథకాన్ని ఇటీవల ప్రవేశపెట్టింది. సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో సహాయ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ వ్యవస్థ బాగుంటుందని మిషన్ స్త్రీ శక్తి, మిషన్ వాస్త్యాల్య సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని ప్రధాన మంత్రి మాతృత్వ యోజన పథకన్ని ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ నమోదు చేయించుకోవాలి ప్రాజెక్టు డైరెక్టర్ కోరారు.మహిళలకు ఎటువంటి వైద్య న్యాయ సహాయం కావాలన్న అన్ని విధాలుగా ఆదుకుంటాం అని అచ్చిష్మా ఓ ఎస్ సి కృష్ణాజిల్లా సెంట్రల్ అడ్మినిస్టేటర్ అన్నారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ఎనేమియా బారిన పడకుండా తగు జాగర్తలు తీసుకుని పౌష్టిక ఆహారం తీసుకోవాలి సి డి పి ఓ సముద్రవేణిఅన్నారు. గర్భిణి స్త్రీలకు ప్రభుత్వం తరుపున వచ్చే ప్రతి ఒక్క పదకాన్ని అందిపుచ్చుకోవాలి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి నోడల్ ఆఫీసర్ టీ జి పద్మావతి అన్నారు. మహిళలకు విద్యార్థులకు ప్రభుత్వం అవగాహన కల్పించే కార్యక్రమాల్లో సహాయ ఫౌండేషన్ తమవంతు సహకారాన్ని అందిస్తుంది - మొహమ్మద్ ఉస్మాన్ సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాషా సూచించారు. స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా లో మిషన్ శక్తి స్కీం లో భాగంగా సఖి వన్ స్టాప్ సెంటర్ నడుస్తోంది బాధితులు మరియు బాలికలకు ఎటువంటి సహాయం కావాలన్నా మరియు వాళ్ళు ఎటువంటి ఆపదలో ఉన్న వాళ్ళని ఆదుకొని వారికి అండగా ఈ వన్ స్టాప్ సెంటర్ అనేది తోడ్పడుతుందన్నారు.ఈ వన్ స్టాప్ సెంటర్ అనేది కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కింద పని చేస్తుంది ఈ మిషన్ శక్తి స్కీం లో భాగంగా సఖి వన్ స్టాప్ సెంటర్ నడుస్తుంది వీటిలో ముఖ్యంగా ఈ ఐదు రకాలైన సేవలను మహిళలు మరియు బాలికలకు అందించడం జరుగుతుంది. అవసరం ఉన్న మహిళలకు ఐదు రోజుల వరకు తాత్కాలిక వసతి ఉచిత న్యాయ సేవ కౌన్సిలింగ్ పోలీస్ సపోర్ట్ 5 వైద్య సేవలు, గర్భిణి స్త్రీలకు అవగాహన మొదలగు అంశాల మీద బాధిత మహిళలు బాలికలకు ఈ కేంద్రం అనేక రకాల సేవలందిస్తుంది. బాధిత మహిళలు మరియు బాలికలకు అత్యవసర సమయాల్లో టోల్ ఫ్రీ నెంబర్ ఉమెన్స్ హెల్ప్ లైన్ 181 హెల్ప్ లైన్ నెంబర్ 1098 100 112 కి కాల్ చేయవచ్చు, వారు కానీ వారి తరపున ఎన్జీవోలు చుట్టాలు, వారి తల్లిదండ్రులు మొదలగున వారు స్వయంగా ఈ కేంద్రాలను ఆశ్రయించొచ్చు జిల్లా వ్యాప్తంగా సఖి వన్ స్టాప్ సెంటర్ వారు మహిళలకు అవగాహన వారికి ప్రభుత్వం తరుపు వచ్చే బెనిఫిట్స్ 100 రోజుల పాటు జరిగే తదితర ఆక్టివిటీస్ లో భాగంగా మన సహాయ ఫౌండేషన్ తమవంతు సహకారాన్ని అందిస్తూ ముందుకు వెళ్తుంది ఈ కార్యక్రమంలో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ ఓ ఎస్ సి కృష్ణాజిల్లా సెంట్రల్ అడ్మినిస్టేటర్ అచ్చిష్మా సి డి పి ఓ సముద్రవేణి నోడల్ ఆఫీసర్ పద్మావతి సహాయ ఫౌండేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉస్మాన్ సహాయ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు కుర్షీదు బేగం కోశాదికారి మాజేటి లక్ష్మి కాంతం ఐక్యం ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఆకూరి శ్వేత ప్రశాంతి బడుగు ఉమాదేవి మల్లిక దుర్గ సహాయ టైలరింగ్ యూనిట్ సభ్యులు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు నిర్ణయంతో రాష్ట్ర ప్రగతికి బాటలు : మాజీ ఎమ్మెల్యే రావి

● చంద్రబాబు సీఎం అయిన తర్వాత.. ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజలందరికీ మంచి చేస్తున్నారు: గుడివాడ టిడిపి నాయకులు సూపర్ సిక్స్ గ్యారెంటీలను సీఎం చంద్రబాబు తూచా తప్పకుండా అమలు చేస్తారు..



**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** ఎన్డీఏ ప్రభుత్వ ఉచిత ఇసుక విధానంపై.. ప్రజా వేదిక, టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి మరియు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంతో పేద వర్గాల గృహ నిర్మాణాలు, నిర్మాణరంగం ఊపొందుకుంటుందన్నారు. అధికార మదంతో లక్షలాదిమంది కార్మిక వర్గాలకు ఇసుక కష్టాలు కల్పించిన జగన్ & కో.. పేదలు మరియు కార్మిక వర్గాల ఉసురు పోసుకున్నారు. సుమారు 42మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ప్రజలు, కార్మికులు అందరూ సంతోషంగా ఉండాలనే ఎన్డీఏ ప్రభుత్వం ఈ ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గత వైకాపా ప్రభుత్వ అడ్డగోలు దోపిడీల్లో ఇసుక దోపిడీ కూడా ప్రధానమైందని ఆరోపించారు. ముఖ్యంగా రాష్ట్ర స్థాయిలో జగన్మోహనరెడ్డి.. స్థానిక శాసనసభ్యుడు శివుని రథం పేరుతో అక్రమార్జనకు తెరలేపారన్నారు. ఎంతంటే దోచుకున్నది దాచుకోలేనంత దోచుకున్నారనీ విమర్శించారు. వైకాపా నేతలు ఇంకా మబ్బుల్లో ఉన్నారనీ ఎద్దేవా చేశారు. అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా.. పారదర్శకంగా ఇసుక విధానం కొనసాగుతుందన్నారు. పది లక్షల ఇల్లు దోచుకునేంత ఇసుకను నాటి వైకాపా ప్రభుత్వ గద్దలు దోచుకున్నారన్నారు. ఇసుక మాఫియా దోపిడీకి అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకుడు దాసు శ్యామ్ లు విధానం పై మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు, టిడిపి నాయకులు రామిదేని వేణుబాబు, పోలాసి ఉమా, మజ్జాడ నాగరాజు, కోడూరి ప్రభు, మెరుగు మోజెస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్ అందుకోవాలి.. ధ్యేయంగా దివ్యాంగులకు ఎమ్మెల్యే రాము ప్రత్యేక సహకారం..

● సద్వినియోగ పర్చుకోవాలనీ పిలుపునిచ్చిన విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు..



**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు దివ్యాంగుల పెన్షన్ పథకంపై విభిన్న ప్రతిభావంతుల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో అక్రమాలు జరిగాయనీ ఆరోపించారు. ఈ క్రమంలో కొందరు వికలాంగుల పెన్షన్ విధానంలో అవగాహన లేక నష్టపోతున్నారన్నారు. అలాగే మరికొందరు పూర్తిస్థాయిలో అంటే రూ. 15వేలు పెన్షన్ పొందలేక పోతున్నామని మాదృష్టికి తేవడం జరిగిందన్నారు. సచివాలయం సిబ్బంది మరియు వికలాంగ సోదరులు గమనించాల్సిన విషయమేమంటే మన శరీరంలో ఒక పార్ట్ అంటే కాలుగానీ, చేయిగానీ లేదా కన్నుగానీ ఇతరత్రా అంగవైకల్యం కలిగిన వార్కి 80% నుండి 100% ఉన్న కూడ వార్కి రూ. 15వేలు పెన్షన్ రాదనీ.. రూ. 6వేలు పెన్షన్ మాత్రమే వస్తుందని స్పష్టం చేశారు. పూర్తిస్థాయిలో ఎవరైతే మంచానికీ పరిమితమవుతారో లేదా వీల్ ఛైర్‌కి పరమితమయి ఉంటారో అంటే ఒక వ్యక్తి మరోక వ్యక్తి పై ఆధారపడి ఉంటారో వారికి మాత్రమే రూ. 15 వేలు పెన్షన్ అందుతుందన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ వ్యాపంగా ఎవరైతే పెన్షన్ పూర్తిస్థాయిలో పొందడం లేదో.. అటువంటి వారు ఏలూరు రోడ్ లోని మన ప్రజావేదిక వద్దకు వచ్చి మీ యొక్క వివరాలు స్థానిక తెలుగుదేశం నాయకులకు తెలియపరుస్తే వారు సచివాలయం హెల్త్ సెక్రటరీతో మాట్లాడి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందేవిధంగా చర్యలు చేపడతాననీ ఎమ్మెల్యే రాము మాట్లాడటం జరిగిందని తెలియజేసారు. ఎవరైతే అర్హత ఉండి పెన్షన్ అందుకోలేని వారు.. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలనీ నాగరాజులు కోరారు.

# అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా.. స్వర్గీయ అడపా బాబ్జి జయంతి కార్యక్రమాలు



**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దివంగత అడపా బాబ్జి జయంతి కార్యక్రమాలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతవోలు లోని శాంతి వృద్ధుల ఆశ్రమం లోని వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబ్జి జయంతి కేక్ ను బాబ్జి సన్నిహితులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్ మరియు సామాజికవేత్త డాక్టర్ ఆర్.కె. లు కట్ చేసి, బాబ్జి అభిమానులకు తినిపించారు. మంచితనానికి నిలువెత్తు నిదర్శనమైన బాబ్జి భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన మంచితనం వల్ల నేటికీ అభిమానులు, ప్రజల హృదయాల్లో నిలిచే ఉన్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబ్జి అభిమానులు ధనాల ఫణి, తోట సాయి, దేవి రెడ్డి శంకర్, రమీజా తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు - ప్రభుత్వానికి ఆర్ కృష్ణయ్య హెచ్చరిక

● నిరుద్యోగులకు మద్దతుగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉద్యమ నేత రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ తదితర బీసీ నేతలు



**హైదరాబాద్,జూలై 9 (వార్తాప్రభ) :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మన బిడ్డల ఉద్యోగాల కోసం పోరాడుదాం విద్యార్థి నిరుద్యోగులకు మద్దతుగా ఉద్యమ నేత రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ విద్యార్థి, నిరుద్యోగులతో చర్చలు జరిపి, ప్రభుత్వం వాటిని తక్షణమే అమలు చేయాలని అన్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించ వలసి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో నిరుద్యోగులకు మద్దతుగా విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా, విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అశోక్ నగర్ క్రాస్ రోడ్స్ లో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్ గాంధీ..ఇప్పుడెందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే.. జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని అన్నారు. జులై 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ కుల, ప్రజా, విద్యార్థి సంఘాలకు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. అయితే..నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి వారి సమస్యల పరిష్కారంపట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ప్రభుత్వం తలుచుకుంటే.. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడం అసాధ్యం కాదన్న ఆయన.. కేసీఆర్ ప్రభుత్వం ఒక్క జీవోతో 45 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టెట్ ఫలితాల తర్వాత వెంటనే డిఎస్సీకి నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులకు ప్రిపేర్ అయ్యే సమయం కూడా ఇవ్వకపోవడం దురదృష్ట కరం అన్నారు. జీవో 46 రద్దుపై వేసిన కమిటీ రిపోర్టు ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. మేధావుల కమిటీ, చర్చల పేరుతో నిరుద్యోగుల పోరాటంలోకి మధ్యవర్తులను పంపించి, ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర జరుగుతోందని బీసీ జనసభ అధ్యక్షుడు, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్ సమావేశం గౌరవ అధ్యక్షులు రాజారాం యాదవ్ ఆరోపించారు. కేవలం ప్రత్యక్ష పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచినప్పుడే విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంచనతో రోడ్లపైకి వచ్చిన విద్యార్థి, నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడొద్దని కోరారు. ప్రభుత్వం దిగొచ్చి డిమాండ్లను నెరవేర్చేంత వరకు బీసీ జనసభ, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని రాజారాం యాదవ్ ప్రకటించారు. ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులను రెచ్చగొట్టిన కోదండరాంరెడ్డి లాంటి కుహన మేధావులు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రాజారాం యాదవ్ ప్రశ్నించారు. మన బిడ్డల ఉద్యోగాల కోసం ఈ నెల 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేయాలని వివిధ కుల, బీసీ, ప్రజా, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ అన్ని బీసీ సంఘాలు సంఘటితమై నిరుద్యోగుల తరపున జులై 15వ తేదీన సెక్రటేరియట్ ముట్టడిస్తామని నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు. నిరుద్యోగుల పోరాటానికి ఎంతటికైనా తెగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.గాలి వినోద్ కుమార్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమణ కుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్, ప్రముఖ అడ్వొకేట్, బీసీ సంఘం మహిళా నాయకురాలు శారదా గౌడ్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంకోటి ముదిరాజ్, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్, బీసీ రిజర్వేషన్ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ ఎల్చాల దత్తాత్రేయ, ఓయూ జేఏసీ నాయకులు లింగం శాలివాహన, కే నరసింహ యాదవ్, రాజేష్ పద్మశాలి, కృష్ణ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, వడ్డెర యాదయ్య, , పలువురు విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# పవన్ కాలిగోటికి కూడా సరిపోవు..అనసూయపై ఫ్యాన్స్ ఫైర్



వార్తాప్రభ సినిమా..

అనసూయ పేరు టాలీవుడ్‌లో మార్మోగిపోతున్న సంగతి తెలిసిందే. రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనుసూయకు జబర్దస్త్ మంచి క్రేజ్‌ను సంపాదించి పెట్టింది. జబర్దస్త్ ద్వారా వచ్చిన ఫేంతో సినిమాల్లో కూడా అవకాశాలు దక్కించుకుంది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. రంగస్థలం సినిమా తరువాత అనసూయ వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది.. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానగణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హ్యాట్ బ్యూటీ 38 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. ఇక సోషల్ మీడియాలో అనసూయ ఇచ్చే గ్లామర్ ట్రీట్ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. చీర కట్టిన ,స్కర్ట్ వేసిన, బికినితో దర్శనం ఇచ్చిన అది అనసూయకే చెల్లింది. అందానికి కేరాఫ్ అడ్రస్ ఆమె.. వయసు పెరుగుతున్న తరగని అందంతో కవ్విస్తుంది అనసూయ. ఇదిలా ఉంటే గతంలో పవన్ కల్యాణ్ సినిమాలో నటించే అవకాశాం వచ్చినప్పటికి ఆమె రిజెక్ట్ చేశానని అనసూయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. పవన్ కళ్యాణ్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ చేసే ఛాన్స్ వస్తే అనసూయ వదులుకుంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అత్తరింటికి దారేది సినిమాలో "ఇట్స్ టైం టూ పార్టీ నౌ" అనే సాంగ్ కోసం ముందుగా అనసూయను సంప్రదించారట. అయితే అందులో చాలా మంది హీరోయిన్స్ కూడా కనిపిస్తారు అని చెప్తే దానికి అనసూయ నో చెప్పారట. నేను ఒక్కదాన్నే చేస్తాను.. అంతమందితో కలిసి అంటే నేను చేయను అని చెప్పిందట. నేను సోలోగా ఉంటేనే చేస్తా అని చెప్పిందట. అనసూయ నో చెప్పడంతో ఆమె స్థానంలో మరొకర్ని తీసుకోవడం జరిగింది. పవన్ సినిమాను రిజెక్ట్ చేయడంతో ఆమెను అభిమానులు దారుణంగా ట్రోల్ చేశారు. పవన్ కళ్యాణ్ పక్కన ఛాన్స్ వస్తే నో చెప్తావా అంటూ ట్రోల్ చేశారు. నువ్వు పవన్ కళ్యాణ్ కాలి గోటికి కూడా సరిపోవు అంటూ కామెంట్స్ చేశారు. అయితే తాను అంత దూరం ఆలోచించలేదంటూ అనసూయ చెప్పుకొచ్చింది.

# కల్కి సినిమాపై హీరో మహేష్‌బాబు కామెంట్ ఇదే..!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన కల్కి సినిమా రిలీజయిన కొద్దిరోజుల్లోనే రికార్డుల సునామి సృష్టిస్తోంది. ఈ సైన్ ఫిక్షన్ సినిమా విడుదలయిన పదకొండు రోజుల్లోనే రూ. 900కోట్ల వసూళ్లను రాబట్టి సెన్సేషనల్‌గా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు. ఇక, ఈ చిత్రానికి నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం గురించి చాలామంది ప్రముఖులు, సినీ నిర్మాతలు, సినీ హీరోలు ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఇక, తాజాగా టాలీవుడ్ నటుడు ప్రిన్స్ మహేష్‌బాబు ఈ సినిమాపై తనదైన పద్ధతిలో స్పందించారు. కల్కి సినిమా అద్భుతంగా ఉందని, ఈ సినిమా చూసి తన మతిపోయిందని మహేష్‌బాబు సోషల్‌మీడియాలో తన ఖాతా వేదికగా మూవీ యూనిట్‌ను ప్రశంసించారు. ఇంతకీ మహేష్‌బాబు ఏమన్నారో.. ఆయన మాటల్లోనే విందాం.. కల్కి సినిమా చూసి మతిపోయింది. ఈ మూవీ చాలా అద్భుతంగా ఉంది. ఈ చిత్రం నా మనసును కదిలించింది. జస్ట్ వావ్!. నాగ్ అశ్విన్ విజన్‌కు హ్యాట్సాఫ్. ఈ సినిమాలోని ప్రతి ఫ్రేమ్ ఒక కళాఖండం. బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ స్క్రీన్ ప్రజెన్స్‌ను ఎవరూ మ్యాచ్ చేయలేని విధంగా ఉంది. విలక్షణ నటుడు కమల్ హాసన్ గురించి కూడా రాశారు. కమల్‌హాసన్ ఏ పాత్ర పోషించినా దానికంటూ ఓ ప్రత్యేకత తీసుకువస్తారు. డార్లింగ్ ప్రభాస్ మరో గొప్ప సినిమాను ఎంతో అవలీలగా చేసేశారు. నటి దీపిక ఎప్పటిలాగే అద్భుతంగా నటించారు. వైజయంతి సంస్థకి, చిత్ర యూనిట్‌కు కంగ్రాట్స్ అంటూ మహేశ్ బాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహేశ్ బాబు పోస్ట్ చేసిన ట్వీట్‌కు కల్కి చిత్ర యూనిట్ వెంటనే స్పందించింది."మైండ్ బ్లాక్ అయిపోయింది. మీ ప్రశంసలకు మా ధన్యవాదాలు. హృదయాన్ని పరిగెత్తించే మాటలను చెప్పారు" అంటూ కల్కి టీమ్ రిట్వీట్ చేసింది. సైన్స్ ఫిక్షన్ మూవీగా వచ్చిన 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌ను సంపాదించుకుంది. గత నెల 27వ తేదిన విడుదలైన ఈ సినిమా తక్కువ సమయంలోనే రికార్డులను కొల్లగొట్టింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ. 1000కోట్ల వైపు పరుగులు తీస్తోంది.

# ఈనెల 10వ తేదీన తహసీల్దార్ ఆఫీసుల వద్ద సీ.పి.ఎం శ్రేణుల నిరసన కార్యక్రమం..




**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** కేంద్రంలో బిజెపి మిత్రపక్షాలతో మూడోసారి అధికారంలోకి రావడం జరిగింది. గత పదిహేను బిజెపి ఈ దేశంలో కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అమలు చేసింది ఆ అమలు ప్రభావమే కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకపోవడం అట్లాగే కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన పరిస్థితి ఇవన్నీ చూసాం.. ఈ పదేళ్లు కూడా కేంద్రం ప్రభుత్వం మీద కార్మిక వ్యతిరేక విధానాలకే నిరసనలుగా అనేక ఆందోళన అనేక కార్యక్రమాలు చేశా అనేక సంవత్సరాల నుంచి పోరాడి 44 కార్మిక చట్టాలు ఉంటే వాటిని మొత్తం యజమానికి అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చింది అవి తీసుకొచ్చి చట్టం అయిపోయిని కానీ ఇంప్లిమెంట్ చేయకుండా ఆపిన పరిస్థితి ఈరోజు ఉన్న పరిస్థితి ఉంది కాబట్టి ఇప్పుడు అమలు చేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రేపు అంటే పదో తారీకు దేశవ్యాప్తంగా మొత్తం కార్మిక సంఘాలు అంటే సిఐటి ఆధ్వర్యంలో ఉండే కార్మిక సంఘాలన్నీ కలిసి డిమాండ్స్ దే జరుపుకుంటున్న డిమాండ్ ద్వారా ప్రభుత్వానికి మీరు గతంలో ఇవి కార్మికుల వ్యతిరేక విధానాలు అమలు చేశారు. ఈ విధానాలు ఇట్లాగే అమలు చేస్తే రావే రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తాం అట్లాగే మా సమస్యలు మాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రధానమైన ఆ డిమాండ్స్ తో రేపు పదో తారీకు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర మొత్తం దేశవ్యాప్తంగా అభ్యసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి సంక్షేమ బోర్డుని తక్షణ కొనసాగిస్తేనే సంక్షేమ బోర్డు వలన వచ్చే లాభం ఏంటంటే కార్మికుల సంక్షేమంతో పాటు ఈరోజు ప్రమాదాలు అయిన వాళ్లకి నష్ట పర్యావరణ ఎన్ని వస్తాయి కాబట్టి తక్షణ ఈ సమస్యలన్నిటిని పరిష్కరించవలసిందిగా మేము పదో తారీకు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్న దాంట్లో ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రేపానికొండ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గుడివాడ టౌను ఉపాధ్యక్షుడు మూడేళ్ల నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం టౌన్ సభ్యులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారులపై ఉక్కు పాదం

● డీసీపి కె. శ్రీనివాస్ లిఆరుగురు గంజాయి విక్రయదారులు అరెస్ట్ ● వీరి నుంచి 22 కిలోల గంజాయి,5 బైక్ లు స్వాదీనం ● అరెస్ట్ అయిన వారిలో ముగ్గురు మైనర్ బాలురు ●పారారీ లో ఉన్న మరి కొంతమది గంజాయి స్మగ్లర్లు





**మైలవరం,జూలై 9 (వార్తాప్రభ) :** గంజాయి విక్రయదారులపై ఉక్కు పాదం మోపామని,గంజాయి అమ్మినా, కొన్నా, ఉపయోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ కె.శ్రీనివాస్ ఐ పి ఎస్ వెల్లడించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆయన ఏసీపీ ఎస్. మురళీమోహన్, మైలవరం సిఐ కొత్తూరు కిషోర్ బాబు, మైలవరం ఎస్సై హరిప్రసాద్ లతో కలిసి విలేకర్ల సమావే శం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ జల్సాలకు అలవాటు పడి బైకులు దొంగతనం చేసి ఆంధ్ర,ఒరిస్సా బోర్డర్ ఏజెన్సీలో వాటిని అమ్మి గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ డబ్బుకి అమ్ముకుంటున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామని, వీరిలో ముగ్గురు మైనర్ బాలురు కూడా ఉన్నారని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా పై వచ్చిన సమాచారం మేరకు ఏసీపీ మురళీమోహన్ నేతృత్వంలో సిఐ కిషోర్ బాబు, ఎస్సై హరిప్రసాద్ వారి సిబ్బంది కలిసి మంగళవారం అనగా 09.07.2024 ఉదయం 08.00 గంటల కు మైలవరం గ్రామం తిరువూరు రోడ్డు పక్కన ఎన్ ఎస్ పి (NSP) పాడుబడిన రేకుల షెడ్డులలో వెనుక వైపు గంజాయి తాగుతున్న 6 గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని వారి వద్ద ఉన్న సుమారు 22 కిలోల గంజాయి,వారు దొంగలించిన 5 బైకులు స్వాధీన పరుచుకోవడం జరిగిందని డీసీపీ తెలియజేశారు.సదరు ఆరుగురు వ్యక్తులలో ముగ్గురు మైనర్ బాలురు ఉన్నారని తెలిపారు. ముద్దాయిలను మరియు ముగ్గురు బాలురు ను విచారించగా గంజాయి కేసుకు సంబందించి తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా మరియు కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో బైకులు దొంగతనం చేసి ఆ బైక్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో కొంతమంది వ్యక్తులకి విక్రయించి వాటికి వచ్చిన డబ్బుతో వారి వద్దనే గంజాయి ని కొని అర్బన్ ప్రాంతాలకు తీసుకొని వచ్చి గంజాయి ని చిన్న చిన్న పొట్లాలు గా కట్టి ఎక్కువ డబ్బుకు విక్రయిస్తున్నా రని ఏసీపీ తెలిపారు. వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ వారు కూడా గంజాయి సేవిస్తూ మత్తులో తేలుతున్నట్లు గుర్తించామన్నారు.ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి గంజాయి కి సంబంధించి ఎంతటి వ్యక్తులనైన అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సీజ్ చేసిన గంజాయి విలువ ఏజెన్సీ ప్రాంతం లో కిలో రూ.4000 లు ఉండగా దూర ప్రాంతాలకు తీసుకువెళ్లి రూ.20 నుంచి రూ.30 వేలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కేసులో ప్రతిభ చూపించిన మైలవరం ఏసీపీ ఎస్.మురళీమోహన్,సిఐ కొత్తూరు కిషోర్ బాబు,ఎస్ఐ హరి ప్రసాద్, కానిస్టేబుల్స్ వై.సురేష్, జగన్, మహేష్, హెచ్ జి శ్రీను లను రామకృష్ణ ఐపిఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయవాడ ప్రత్యేకంగా అభినందించారని డీసీపీ తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188